


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 28-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 277 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కలాం బాట స్ఫూర్తిదాయకం

### అబ్దుల్ కలాంకు సీఎం జగన్ నివాళి



అమరావతి : దివంగత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్థంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. భారత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. కలాం నడిచిన బాట, ఆయన పద్ధతులు లక్షలాదిమందికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం బోధనలు ఇప్పటికి కూడా ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తున్నాయని సీఎం వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# మునిగిన ముంబయి

- మునిగిపోయిన రైలు మార్గాలు
- పలు రైళ్ల రద్దు
- విమానాల దారి మళ్లింపు
- వరదలో చిక్కుకున్న 700 మంది ప్రయాణికులు
- సహాయం చేస్తున్న రక్షణ రంగాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు





ముంబయి: దేశ ఆర్థిక రాజధాని ముంబయిని వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ నెల ఆరంభం అక్కడ వర్షాలు మొదలవ్వగా మధ్యలో కాస్త తెరపిచ్చింది. మళ్లీ కొన్ని రోజులుగా అక్కడ వర్షాలు కురుస్తున్నాయి. నగరంతో పాటు శివారు ప్రాంతంలో భారీ వర్షపాతం నమోదైంది. దీంతో నగరంలోని వీధులన్నీ జలమయమయ్యాయి. వర్షం ధాటికి రైల్వే పట్టాలపై నీళ్లు నిలవడంతో కోల్హాపూర్-ముంబయి మధ్య నడిచే మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్ రైలు మార్గం మధ్యలో ఉల్హాన్ సాగర్ వద్ద నిలిచిపోయింది. రైల్లో సుమారు 700 మంది ప్రయాణికులు ఉండవచ్చని అంచనా. గత 48 గంటలుగా ఆ ప్రాంతంలో కుండపోత వర్షం పడటంతో ఆయా ప్రదేశాలు నదులను తరువాయి 2లో..

## వైఎస్ఆర్ ఎత్తిపోతలపథకం రైతులకు అంకితం

- 3600 ఎకరాలకు నీటి సౌకర్యం
- ఎనిమిది గ్రామాలకు తాగునీరు
- ప్రారంభించిన మంత్రి కొడాలి నాని



నందివాడ: కృష్ణా జిల్లా నందివాడ మండలం అరిపిరాల వద్ద వైఎస్ఆర్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి కొడాలి నాని ప్రారంభించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన నాలుగు పంపుల ద్వారా బుడమేరుకు వచ్చిన వరద నీటిని కాల్వలకు మళ్లించనున్నారు. రూ.9 కోట్ల నాబార్డు నిధులతో గత ప్రభుత్వ హయాంలో తరువాయి 2లో..



## పార్టీ బలోపేతంపై దృష్టి!

### 29 నుంచి నేతలతో వరుస భేటీలు
### నియోజవర్గాల వారీ సమావేశాలు
### జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి: జనసేనను సంస్థాగతంగా మరింతగా బలోపేతం చేయడంపై తరువాయి 2లో..

## కర్నాటకీయంలో భాజపా వ్యూహాలు

- స్పీకర్ రమేశ్ కుమార్‌పై వేటు!
- కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో..

బెంగళూరు: కన్నడ నాట రాజకీయ సంక్షోభం కాస్త సద్దుమణిగి కొత్త ప్రభుత్వం కూడా ఏర్పాటైంది. ముఖ్యమంత్రి యడియూరప్ప ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే భాజపా తరువాయి 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### ఏడుగురు నక్సల్స్ మృతి



బస్తర్: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తిరియా గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో పోలీసులు, నక్సలైట్లకు మధ్య కాల్పులు జరిగినట్టు పోలీసులు తెలిపారు. జిల్లా రిజర్వు గార్డ్, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలు సహా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**గడ్చిరోలిలో ఆరుగురు నక్సల్స్ లొంగుబాటు**

మరోవైపు, మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆరుగురు నక్సల్స్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన ఈ నక్సల్స్‌పై రూ.32 లక్షల రివార్డు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు.

## అవినీతికి పాల్పడితే ఎవరినీ ఉపేక్షించం

- పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన రెడ్డి
- కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడూ గుర్తింపే
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



విశాఖపట్నం : పార్టీలో ఎంతటి వారైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. వైసీపీ రెండు నెలల పాలనలో ఎన్నెన్నో మెరుపులు మెరిపించిన ఘనత జగన్ దేనని ఆయన చెప్పారు. నగరంలోని వైశాఖీ జల ఉద్యానవనంలో శనివారం వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తరువాయి 2లో..




## రాష్ట్రాభివృద్ధే వైకాపా ధ్యేయం

### ప్రతిదీ టీడీపీకి రాజకీయమేనా?
### హోంమంత్రి సుచరిత



గుంటూరు: అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి చిన్న విషయాన్నీ రాజకీయం చేసి రాద్ధాంతం చేయటం తెలుగుదేశం పార్టీ వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలోని గోడ వివాదాన్ని కూడా రాజకీయం చేయాలని చూడటం వారికే చెల్లిందన్నారు. అది ఒక చిన్న గ్రామ సమస్యని, దాన్ని కూడా టీడీపీ నేతలు అనుకూలంగా మార్చుకోవడం దౌర్భాగ్యమన్నారు. గుంటూరులో జరిగిన జడ్పీ సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి సుచరిత...ప్రస్తుతం గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూస్తున్నామన్నారు.

జిల్లాలోని సమస్యలపై



# స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్ఆర్‌సీపీ గెలుపే ధ్యేయం

## పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు





పెద్దాపురం : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్దాపురం నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీ గెలిపే ధ్యేయమని పెద్దాపురం వైయస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. శనివారం భారీ బైక్ ర్యాలీతో, పెద్దాపురం మున్సిపల్ సెంటరులోగల, అంబేద్కర్ విగ్రహానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజ శేఖర్‌రెడ్డి విగ్రహాలకు దొరబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వాదంతో నన్ను పెద్దాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి నాకు అప్పగించిన బాధ్యతలను, అవినీతి లేకుండా, గ్రూపులు లేకుండా, కుల, మత, వర్గాలకు అతీతంగా నిష్పక్షపాతంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో వుంటానని దొరబాబు తెలిపారు. ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి, త్వరలో రానున్న స్థానిక ఎన్నికలలో నూరుశాతం గెలుపే లక్ష్యమని, దీనికి అందరూ సహకరించాలని దొరబాబు కోరారు.

దీనికి ముందుగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రకటించిన వెంటనే పెద్దాపురం రానున్న దవులూరి దొరబాబుకి ఆహ్వానం పలకడానికి సామర్లకోట, పెద్దాపురం బైపాస్ రోడ్డు సెంటరు వరకు భారీగా అభిమానులు తరలిరావడంతో బైపాస్ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినది.

ఉదయం 10 గంటలకు వస్తున్నట్లు ప్రకటించడంతో, ఆ సమయానికి, అధిక సంఖ్యలో కార్యకర్తలు చేరడం జరిగినప్పటికి 2 గంటలు ఆలస్యంగా 12 గంటలకు దొరబాబు రావడంతో అభిమానులను అదుపు చేయడం పోలీసులకు కత్తిమీద సాముగా తయారైనది. సామర్లకోట నుండి పెద్దాపురం వరకు తోట వాణికి పెట్టిన ఫ్లెక్సీలు తొలగించి, దవులూరి దొరబాబు ఫ్లెక్సీలు పెట్టడం చర్చనీయాంశం అయినది. దీనికి తోడు ఉదయం నుండి వాతావరణం మేఘామృతమై చిరుజల్లుతో ఆహ్లాదకరంగా ఉండడంతో, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై దొరబాబు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియంత్రించడానికి పెద్దాపురం యస్ఐ సురేష్, సామర్లకోట యస్ఐ సుమంత, శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విశేష స్పందన




నర్సయ్యపేట రక్తదానశిభిరంలో పాల్గొన్న యువత

చోడవరం : మండలంలోని నర్సయ్యపేట గ్రామం పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిభిరానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ చైతన్య సమితి, గ్రామస్తులు, స్థానిక యువత నర్సయ్యపేట పెన్షనర్ల అసోసియోషన్, ఎంప్లాయ్‌స్ అసోసియేషన్, సాకేత్ ఫౌండేషన్ ప్రభుత్వ కళాశాలలు, ఉషోదయ కళాశాలల పోత్రాహంతో జరిగిన ఈ రక్తదాన శిభిరంలో 50 మందికి పైగా యువత పాల్గొని రక్తదానం చేశారు. ఎన్.టి.ఆర్. విశాఖపట్నం ఎన్.టి.ఆర్ ట్రస్ట్ వైద్యులు రామాంజనేయులు, సిబ్బంది పాల్గొని రక్తాన్ని సేకరించారు. అనంతరం రక్తదాతలకు ధృవీకరణ పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిరి సత్యనారాయణ, సోమేష్,శివ, గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, వివిధ కళాశాలల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు అందని వారికి నేడు ప్రత్యేక విభాగం ద్వారా సేవలు

### అనకాపల్లి ప్రాంతీయ రవాణాశాఖాధికారి : -కె.రవీంద్రనాథ్



చోడవరం : అనకాపల్లి ఆర్.టి.ఏ కార్యాలయం పరిధిలో గల నాన్ ట్రాన్స్‌పోర్టు వాహన దారులు(కార్లు, మోటారు సైకిల్స్), డ్రైవింగ్ లైసెన్సులు ఎవరైనా ధరఖాస్తు చేసుకుని వారికి అందని పక్షంలో నేడు (ఆదివారం) ప్రత్యేకంగా ఏర్పాటు విభాగం ద్వారా సమస్యలు పరిష్కరించనున్నట్లు అనకాపల్లి ప్రాంతీయ రవాణాశాఖాధికారి కె.రవీంద్రనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విభాగంలో ప్రత్యేకంగా నలుగురు గుమస్తాలు, ఒక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రత్యేక పర్యవేక్షణలో సమస్య పరిష్కరించనున్నారన్నారు. చిరునామా వివరాలు సరిగా లేనందున పోస్టల్ డిపార్టుమెంట్ తిరిగి పంపించిన ఆర్.సి.బుక్కులు, లైసెన్సులు ఈ విభాగం ద్వారా తగు పరిష్కారం చేయనున్నా మన్నారు. ఉదయం 9 నుంచి ఒంటి గంట వరకు అందే ఈ సేవలు వినియోగించుకునే సంబంధిత వ్యక్తులు నేరుగా తగిన ధృవీకరణ పత్రాలు(వాహన పత్రాలు, నివాస) తీసుకువచ్చి తమ యొక్క ఆర్.సి.రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు పొందవచ్చని ఈ అవకాశం సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా రవాణాశాఖాధికారి కోరారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## - కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : నగరంలోని ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అప్పుడే అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యంగా భావించాలన్నారు. రోజువారి పారిశుధ్ధ్య తనిఖీల్లో భాగంగా శనివారం కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పలు వార్డుల్లో పర్యటించారు. పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. పురపాలక వాహనాలు చెత్త తీసుకువెళ్లడానికి ప్రతీరోజు వస్తున్నాయో లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందన్నారు. పలు వ్యాధులకు మూలకారణం అపరిశుభ్ర వాతావరణమే కారణమన్నారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. కాలనీ అసోసియేషన్లు స్వచ్ఛభారత్ స్ఫూర్తితో వారి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందన్నారు. చెత్తా, చెదారాలను కాలువల్లో, రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్తలను వేరుచేసి కార్పొరేషన్ వాహనాలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు

## - ఎంహెచ్ఓ డా.ప్రణీత



విజయనగరం : వర్షాకాలంలో మురుగునీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకుంటూ దోమల నివారణ కోసం క్రిమిసంహారక మందుల పిచికారీ చేస్తున్నామని ఎంహెచ్ఓ డా.ప్రణీత అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ పారిశుధ్ధ్యంపై అవగాహన పెంచుకుని సహకరించాలని కోరారు. ప్రతీ వార్డులో రోజు తప్పించి రోజు ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఫాగింగ్ విషయంలో ఎవరికీ అపోహలు అవసరం లేదన్నారు. వార్డుల్లో ఒకరోజు పిచికారీ, మరో రోజు ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఏ వార్డుల్లో ఫాగింగ్ చేస్తున్నామో ప్రణాళికాబద్ధంగా రిజిస్ట్రార్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ప్రజలందరూ ఇళ్లల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పాముకాటుతో మహిళకు అస్వస్తత

చోడవరం : చోడవరం పట్టణానికి చెందిన మహిళ జీలకర్ర సుహాసిని శనివారం ఉదయం పాముకాటుకు గురై తీవ్ర అస్వస్తతకు గురైంది. ఇంటి వద్ద రోజూవారి పనులు చేస్తుండగా గుర్తు తెలియని పాము కాటువేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చోడవరం సి.హెచ్.సికి తరలించి వైద్య చికిత్స అందించారు.

# హస్త కళల సమాహారం మన సంస్కృతి

## మున్సిపల్ ఉప కమిషనర్ కనకమహాలక్ష్మి



విజయనగరం : భారతీయ సంస్కృతిలో భాగంగా సంప్రదాయాల మేళవింపుగా హస్తకళలు ఉన్నాయని వాటి మనుగడ నానాటికీ కనుమరుగు అవుతున్నాదని మున్సిపల్ ఉప కమీషనర్ కనక మహాలక్ష్మి అన్నారు. స్థానిక టి.టి.డి కళ్యాణ మండపంలో రూరల్ హేండీక్రాఫ్టు, హేండ్‌లూమ్స్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (హైదరాబాద్) వారి హస్తకళా ,చేనేత వస్త్రాల ప్రదర్శనను అమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వందలాది కుటుంబాల జీవన భృతి దీనిపై ఆదారపడివుందని కళను, కళాకారులను ప్రోత్సహించవలసిన విద్యుత్ ధర్మం మనపై ఉందని అన్నారు.

శ్రీకళాభారతి అధ్యక్షులు రుద్రోజు ప్రసాద్‌రావు మాట్లాడుతూ వందమంది కళాకారులు స్వయం సహాయక సంఘంగా ఏర్పడి జీవనోపాధి పొందుతున్నారని, ప్రజల విశేష స్పందనతో శ్రీకళాభారతి హస్తకళ, చేనేత కళాకారుల సంక్షేమ సంఘం కళాకారులు అధ్భుతాలను ఆవిస్కరిస్తారని అన్నారు. ఈ ప్రదర్శన ఆగష్ట్ 12వ తేదీ వరకు ఉంటుందని హస్తకళ ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

# మునిగిన ముంబయి

తలపిస్తున్నాయి. దీంతో రైలు మార్గం పూర్తిగా మునిగిపోవడంతో రైలు ఉల్హాన్ పూర్-వాంగిని మధ్య నిలిపివేశారు. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఇప్పటికే కొందరు ప్రయాణికులను రక్షించారు. స్థానిక పోలీసులు, రైల్వే సిబ్బంది, రైల్వే రక్షక దళాలు హెలికాప్టర్ల ద్వారా అక్కడికి చేరుకుని ప్రయాణికులు సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు. ఘటనాస్థలంలో మూడు పడవలను కూడా ఏర్పాటు చేశారు.

గడిచిన 24 గంటల్లో 150 నుంచి 180మి.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ విభాగం ప్రకటించింది. దీంతో నగర వీధులన్నీ జలమయమయ్యాయి. 17విమానాలను దారి మళ్లించినట్లు ముంబయి ఎయిర్‌పోర్టు వర్గాలు ప్రకటించాయి. పలు విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. కుర్లా-థానే ప్రాంతంలో భారీ వర్షపాతం నమోదవుతుండడంతో ముందు జాగ్రత్త చర్యగా ఆ మార్గంలో నడిచే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు సెంట్రల్ రైల్వే అధికారులు ప్రకటించారు.

# వైఎస్ఆర్ ఎత్తిపోతలపథకం రైతులకు అంకితం

ఎన్టీఆర్ సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం పేరుతో శంకుస్థాపన చేసి పనులు చేపట్టగా.. వైకాపా ప్రభుత్వం వైఎస్ఆర్ ఎత్తిపోతల పథకంగా పేరు మార్చింది. దీనిద్వారా ఎనిమిది గ్రామాలకు సాగు, తాగునీరు అందుతుందని మంత్రి నాని తెలిపారు. 3600 ఎకరాలకు సాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. దోసపాడు కాల్వ నుంచి రావాల్సిన నీరు సరిగ్గా రాకపోవడంతో రైతుల సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. దీన్ని రైతులకు అంకితం చేసినట్టు మంత్రి తెలిపారు.

# పార్టీ బలోపేతంపై దృష్టి!

ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ద ృష్టిపెట్టారు. ఇందులో భాగంగా పొలిట్‌బ్యూరో, పొలిటికల్ అఫైర్స్ కమిటీలను ప్రకటించిన పవన్.. ఈ నెల 29 నుంచి పార్టీ కమిటీలు, నేతలు, పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. మంగళగిరి, విజయవాడలోని పార్టీ కార్యాలయాల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నట్టు శనివారం మధ్యాహ్నం ఆ పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీ నిర్మాణంలో భాగంగా క్రియాశీలక కార్యకర్తలు, ముఖ్యనేతలతో ఆయన చర్చించనున్నారు.

జనసేన బలోపేతం కోసం చేపట్టే కార్యక్రమాల నిర్వహణ గురించి ముఖాముఖి చర్చలు నిర్వహించనున్నారు. ఈ నెల 29న ఉదయం 11 గంటల నుంచి పార్టీ నాయకులు, వివిధ కమిటీల సభ్యులతో పవన్ సమావేశం కానున్నారు. అదేరోజు సాయంత్రం 4గంటలకు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుంది. 30న ఉదయం 11 గంటలకు నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం, 4 గంటలకు కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం, 31న ఉదయం 11 గంటలకు రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గం సమావేశాలు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నారు.

# కర్ణాటకీయంలో భాజపా వ్యూహాలు

సిసలైన వ్యూహం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. స్పీకర్ రమేశ్ కుమార్‌ను గద్దె దించేందుకు ప్రయత్నాలు ఆరంభించిందని పార్టీ సన్నిహితులు పేర్కొన్నారు. రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్యేలపై ఆయన అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. మిగిలిన వారి రాజీనామాలను పరిశీలించే యోచనలో ఉన్నారు. మరోవైపు సోమవారంలోపు తమ బలాన్ని నిరూపించుకుంటామని ఆదరాబాదరాగా యడ్డీ సీఎం కుర్చీలో కూర్చున్న నేపథ్యంలో రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే కష్టమవుతుంది. దీంతో వీలైనంత త్వరగా స్పీకర్‌ను తీసేయాలని కమల నాథులు భావిస్తున్నారు.

ఇప్పటికిప్పుడు స్పీకర్‌ను తీసేస్తే ఆయనకు అనర్హత వేటు వేసే అధికారం ఉండదు. అసలే రెబల్ ఎమ్మెల్యేలు భాజపాకి మద్దతిస్తామని చెబుతున్న నేపథ్యంలో వారిని కాపాడుకోవడం కమల దళానికి ఎంతో ముఖ్యం. రాజీనామాల అంశంపై ఈరోజే స్పీకర్ నిర్ణయం తీసుకుంటే భాజపాకు కష్టమవుతుంది. కాబట్టి స్పీకర్‌ను తొలగిస్తే వీరి మార్గం సుగమమవుతుంది. స్పీకర్ పదవి లేనప్పటికీ రమేష్‌కు 14 రోజుల నోటీస్ పిరియడ్ ఉంటుంది. అయితే ఆయన ఆ సమయంలో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోకూడదు. కొన్ని అధికారాలు మాత్రమే ఉంటాయి. రెబల్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించే అధికారం ఉండదు. కాబట్టి ఆ దిశగా భాజపా పావులు కదుపుతోంది. వీలైనంత త్వరగా ఈ తంతు ముగించాలని చూస్తోంది. ఆర్టికల్ 179(సీ) ప్రకారం..అసెంబ్లీలో మెజార్టీ సభ్యులు ఉన్న పార్టీ స్పీకర్‌ను తొలగించే అవకాశం ఉంటుంది.

# అవినీతికి పాల్పడితే ఎవరినీ ఉపేక్షించం



అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఆయన అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువచేయడంలో కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి కార్యకర్త అవినీతిరహితంగా సేవలందించాలన్నారు. కష్టపడిన కార్యకర్తలకు వైసీపీలో మంచి గుర్తింపు ఎల్లప్పుడూ వుంటుందని వెల్లడించారు.

వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజలతో అందరం కలిసి మమేకమై పనిచేద్దామని కోరారు. ముప్పయ్యేళ్ల పాటు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అన్నారు. రెండు నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ పేదల పక్షాన నిలబడిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. తండ్రి ఆశయాల మేరకు వైఎస్ఆర్ పాలనకు మించి పేదలను ఆదుకుంటున్న జగన్మోహన్ రెడ్డికి కార్యకర్తలంతా మద్దతుగా నిలవాలన్నారు.

అనంతరం మంత్రి అవంతితో పాటు, వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణలకు కార్యకర్తలు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, నాయకులు కోలా గురువులు, కొయ్య ప్రసాద్ రెడ్డి, జాన్ వెస్లీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధే వైకాపా ధ్యేయం

అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అదేవిధంగా గత అయిదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కుంటుబడిందని విమర్శించారు. పొనుగుపాడులోని గోడ వివాదం ఒక గ్రామ సమస్య అని తెలిపారు. దీనిపై అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ క్రమంలో గ్రామ సమస్యను.. టీడీపీ నేతలు రాజకీయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. అయితే ముందుగానే అక్కడ 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశంతో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీంతోపాటు గ్రామంలోని గోడ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# అవినీతిని ప్రోత్సహించేలా ఆర్టీఐకి సవరణలు

## రాహుల్ గాంధీ విమర్శలు

దిల్లీ: సమాచార హక్కు చట్టానికి సవరణలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ సవరణలు సహ చట్టాన్ని నీరు గార్చేలా ఉన్నాయని మండిపడ్డారు. అవినీతిని ప్రోత్సహించేందుకు వీలుగా సవరణలు చేశారని ఆరోపించారు. సహ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ఆమోదించిన కొన్ని రోజులకు రాహుల్ శనివారం ఓ ట్వీట్ ద్వారా స్పందించడం గమనార్హం. దీనికి గవర్నమెంట్ మర్డర్స్ ఆర్‌టీఐ అనే హ్యాష్ ట్యాగ్‌ను జత చేశారు.

సహ చట్టంపై సవరణలను వ్యతిరేకిస్తూ యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ కూడా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఆర్‌టీఐ చట్టాన్ని పూర్తిగా అణచి వేయడమే కాకుండా, కేంద్ర సమాచార కమిషన్ స్వతంత్రతను నాశనం చేసే విధంగా సవరణలు ఉన్నాయని ఆమె విమర్శించారు.

# అబ్దుల్ కలామ్ నాల్గవ వర్ధంతి



భీమునిపట్నం: స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో భారతమాత ముద్దుబిడ్డ అబ్దుల్ కలామ్ నాలుగు వర్ధంతి సందర్భంగా శనివారం కళాశాల ఆవరణలో ఉన్న అబ్దుల్ కలామ్ విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ పి ఉమారాణి పూల మాలలు వేశి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్ధిని విద్యార్థులకు అబ్దుల్ కలామ్ జీవిత విషయాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.వేణుగోపాల్ ,కె ప్రసాదరావు లు పాల్గొన్నారు.

# ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బుల్లిదొర



నాతవరం: భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నాతవరం మండలానికి చెందిన పేరూరి రాయుడు(బుల్లి దొర)ను నియమించారు. ఈ సందర్భంగా బుల్లిదొర మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా పని చేస్తూ పార్టీని విస్తరింపజేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు పునరింతమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానన్నారు. తోటి కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గంటూ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తానని ఆయన చెప్పారు.

# వెంటాడుతున్న ముంపు భయం

యలమంచిలి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి వర్షం నీరు చేరి ఇళ్ల ముందు నీరు నిలిచిపోతుంది. పక్కా కాలువలు నిర్మించాలని కోరుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 13వ తేదీలోగా జర్నలిస్టుల హెల్త్ ప్రీమియం చెల్లించాలి

విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పథకాన్ని 2019-20 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ జీవో ఎంఎస్ నెం .79, తేదీ 24-07-2019 న ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం కింద 13.08.2019 తేదీ లోపు ప్రీమియం పైకం రూ. 1250/- cfms.ap వెబ్ సైట్ ద్వారా క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి 31.03.2020 వరకు లబ్ధి పొందవలసిందిగా కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ వారు కోరినట్లు తెలిపారు. హెల్త్ కార్డు రెన్యువల్ కొరకు ఒరిజనల్ చలానాతో పాటు, అక్రిడిటేషన్, హెల్త్ కార్డు జిరాక్స్ కాపీలను ఉప సంచాలకులు, సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సమర్పించాలి. కొత్తగా దరఖాస్తు చేస్తున్న జర్నలిస్టులు ఒరిజనల్ చలానాతోపాటు అక్రిడిటేషన్, కుటుంబ సభ్యులు (తల్లిదండ్రులు, భర్త, భార్య, పిల్లలు) ఆధార్ జిరాక్స్ కాపీలను, ఫోటోలు, హార్డ్ కాపి మరియు సాఫ్ట్ కాపీని అందజేయాలి .

# 29న పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఇ.సి.ఇ,సి.ఎం.ఇ,సివిల్, సి.సి.పి డిప్లొమా కోర్సుల్లో ఈనెల 29న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.వి, శ్రీనివాసరావు తెలిపారు. పాలిసెట్ 2019 పరీక్ష రాయకపోయినా, పదవతరగతి కంపార్టమెంటల్ లో పాసైన విద్యార్థినులు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా పొందుగోరు అభ్యర్థినులకు ఎలాంటి ఫీజు రాయితీ గాని స్కాలర్ షిప్ సౌకర్యం గాని ఉండదని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థినులు ఎస్.ఎస్.సి మార్కుల జాబితా,టి.సి,కులం సర్టిఫికేట్, 4నుంచి 10 వరకు స్టడీసర్టిఫికెట్ లు,ఆధార్ ఒరిజనల్, 5జెరాక్స్ కాఫీలు, 3పాస్ ఫొటోలు రూ. 5,800తో ఈనెల 29న 10గంటలకు భీమిలి ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాలకు హాజరుకావాలని తెలిపారు.

మరిన్ని వివరాలకు 9440106064 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# హిందీ సర్టిఫికెట్లు పంపిణీ

భీమునిపట్నం: 2019 ఫిబ్రవరి లో హిందీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన 78 మంది నెహ్రూ స్కూల్ విద్యార్థులకు ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో శనివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పండిట్ నెహ్రూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దత్తి ఈశ్వర్రావు మాట్లాడుతూ హిందీ భాషపై పట్టు ఉండాలని అన్నారు . విశిష్ట అతిధి ఉపాధ్యాయులు సంగం దొరబాబు మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వలన ఎక్కడ కైనా సులభంగా వెళ్ళి మాట్లాడ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ సెప్టెంబర్ లో జరగబోయే హిందీ పరీక్షలకు ఫీజు చెల్లించడానికి జూలై 30 అని , 10 రూపాయలు అపరాద రుసుం తో ఆగస్టు 10 లోపు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ పి.శ్రీనివాసరావు, గణిత శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ నాగభూషణం, పి ఇ టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 29న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్స్

నర్సీపట్నం: నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ఈ నెల 29న నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జివి. రామ చంద్రరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్, రెండు జతల జెరాక్స్ కాపీలతో ఉదయం 10 గంటలకు నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాల నందు హాజరు కావాలని సూచించారు.

# చెరువును చెత్తతో కప్పివేశారు

## ఆర్డీవోకు స్థానికులు ఫిర్యాదు



నర్సీపట్నం: నర్సీపట్నం మండలం పెదబొడ్డేపలి చెరువును నర్సీపట్నం పురపాలక సంఘం చెత్తతో కప్పి వేసి ప్రజల ఆరోగ్యాలకు హాని తలపెడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని నర్సీపట్నంకు చెందిన సామాజిక కార్యకర్తలు పాకలపాటి అరవింద్‌కుమార్, కె.శివనారాయణ రాజులు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటి వారు వీధుల్లో, పట్టణంలోని చెత్తను తీసుకొచ్చి పెదబొడ్డేపల్లి చెరువును పూడ్చి వేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇది ఒక డంపింగ్ యార్డులా తయారైందన్నారు. ఇది డంపింగ్ యార్డులా ఉపయోగించడం వలన చెరువు కప్పుకుపోయి నీరు లేకుండా పోయిందన్నారు. దీంతో నీరు లేక పట్టణ భూగర్భ జలాలు అడుగంటిపోవడం వలన అనేక వీధుల్లో బోరు బావులో నీరు అడుగంటిపోవడం వలన పట్టణ ప్రజలు, రైతులు వేసవిలో తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొన్నారన్నారు. అంతేకాక చుట్టుపక్క పొలాలు నీటి కొరత వలన ఎండిపోవడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ వారు డంపింగ్ చేస్తే చెత్త వలన అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అంతేకాక పాదచారులు, వాహనదారులు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. పట్టణంలో గతంలో రెండు చెరువులు ఉన్నప్పుడు బోరు బావుల్లో ఎంతటి వేసవి కాలంలో అయినా నీటి ఎద్దడి ఉండేది కాదని, అటువంటిది ఆ రెండు చెరువులను మూసి వేసి మినీస్టేడియం, స్కేటింగ్ పార్కుగా తయారు చేయడం ప్రజల ఇప్పుడు నీటి కోసం అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఉన్న ఈ చెరువునైనా కాపాడుకోకపోతే భావితరాలకు నీటి ఎద్దడితో పాటు చుట్టు పక్కల గల సాగు భూములకు నీరు కూడా లభ్యం కాని పరిస్థితి నెలకొంటుందన్నారు. కావున ఈ చెరువును సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ ఇన్‌చార్జ్ పరిపాలానాధికారి ఎస్‌వీఎల్.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

# డ్వాక్రా మహిళలకు రూ.27 కోట్ల రుణాలు

కోటవురట్ల: డ్వాక్రా సంఘాల మహిళలకు ఈ ఏడాది రూ.27 కోట్ల రుణాలను అందించడమే లక్ష్యంగా పని చేయాలని వెలుగు ఏపిఎం కరుణానిధి అన్నారు. కోటవురట్ల వెలుగు కార్యాలయంలో మండలంలో పని చేస్తున్న వెలుగు సిఎలు, విఒఎలతో ఆయన సమావేశ మయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళా అభివృద్దే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలన్నారు. సంఘంలో లేని మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి బ్యాంకులలో పొదుపు చేయించి, రుణంతీసుకొనేలా కృషి చేయాలని అన్నారు.

ప్రస్తుతం ఉన్న డ్వాక్రా గ్రూపులలో అర్హత ఉన్న సంఘాలకు బ్యాంక్ రుణాలను అందించాలన్నారు. ఎప్పటికప్పుడు సంఘాలతో సమావేశమై అభివృద్ధిపై చర్చించాలన్నారు.

# పంటల బీమా నమోదుకు మీ సేవ కేంద్రాల ఎంపిక

గొలుగొండ: పంటల బీమా నమోదుకు మూడు గ్రామాల్లో గల మీ సేవ కేంద్రాలను ఎంపిక చేసినట్లు వ్యవసాయాధికారి మధుసూధనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తఎల్లవరం, ఏఎల్‌పురం, కొత్తమల్లంపేట గ్రామాల్లో గల మీ సేవ కేంద్రాల్లో పంటల బీమా నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలతో ఈ నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నగదు చెల్లించాలని ఆయన కోరారు.

# ఈపిడిసిఎల్ అధికారులపై చర్యలు తీసుకోండి..



కంచరపాలెం : జీవనోపాధి కోసం కారు గ్యారేజీ ఏర్పాటు చేసుకున్న తనను విద్యుత్ శాఖ అధికారులు ఉద్యోగులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని తాటిచెట్ల పాలేనికి చెందిన జి శ్రీనివాసరావు వాపోయారు .ఈ మేరకు శనివారం తాటిచెట్లపాలెం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .కేవలం లంచం ఇవ్వలేదన్న కోపంతో గత కొద్ది నెలలుగా తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

ఈ మేరకు ఆయన ఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సి.ఎం.డి వారికి స్పందన ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందన ద్వారా కూడా తమ గోడును అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఇలా పత్రికలకు తన గోడు వినిపించుకుంటున్నానని తెలియజేశారు . ఎప్పటికప్పుడు సకాలంలో కరెంటు బిల్లులు, ఇతర చార్జీలు చెల్లిస్తున్నా కూడా లేనిపోని విధంగా కేసులు నమోదు చేస్తూ నోటీసులు ఇస్తూ మానసికంగా, ఆర్థికముగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా ఈపిడిసిఎల్ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరుతున్నారు .

# సమాజాన్ని అర్థం చేసుకున్నప్పుడే న్యాయవాద వృత్తిలో ఉన్నతి

## గీతంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి చల్లా కోదండరామ్

సాగర్‌నగర్: న్యాయవాద వృత్తిని స్వీకరించేవారు సమాజాన్ని లోతుగా అర్థం చేసుకోవాలని, పూర్తి ఆత్మవిశ్వాసంతో వాదనా పటిమను ప్రదర్శించే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండ రామ్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా లో 2019 బ్యాచ్ న్యాయ విద్యార్థుల అవగాహనా తరగతులను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు.గతంతో పోల్చితే న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారికే నైపుణ్యాన్ని మెరుగుపెట్టుకోవడానికి ఎన్నో సధుపాయాలు, అవకాశాలు నేడు ఉన్నాయన్నారు.

నిత్యం సమాజంతో అనుసంధానం అయి ఉండటం, మంచి పుస్తక పఠనం, వివిధ మతాలలోని మంచి విషయాలను ఆకళింపు చేసుకోవడం, న్యాయవ్యాద వృత్తిలో ఎదగడానికి దోహదపడే అంశాలని ఆయన పేర్కొన్నారు. న్యాయాన్ని పరిరక్షించాలంటే సమజంలోని ప్రతి ఒక్కరు న్యాయవాద వృత్తినే స్వీకరించాల్సిన అవసరం లేదని చిన్న ట్రాఫిక్ నిబంధనలను గౌరవించడం నుంచి సాటి మనుషుల హక్కులకు భంగం కలగకుండా ఉత్తమ పౌరులుగా వ్యవహరిస్తే చాలునన్నారు. ఇంజనీరింగ్, ఫార్మశీ, మెడిసిన్ వంటి వివిధ కోర్సులు నిర్వహిస్తున్న గీతం విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను అభ్యసించడం విద్యార్థులకు మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల మధ్య మైత్రి విజ్ఞానదాయకంగా వృద్ధి చెందాలన్న అకాంక్షను జస్టిస్ సి.కోదండ రామ్ వ్యక్తం చేశారు.



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో న్యాయవాద వృత్తికి ఉన్నత స్థానం ఉందని, ప్రజల మన్ననలు చురగొనే న్యాయవాదులుగా విద్యార్థులు తయారుకావాలన్నారు.. సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను న్యాయ విద్యార్థులకు అవగాహన కలిగించేలా ప్రత్యేక కోర్సులు నిర్యహిస్తామన్నారు.

గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు, ప్రముఖ న్యాయవాది విక్రమ్, న్యాయ కళాశాల సీనియర్ ప్రొఫెసర్లు రాఘవయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ భూములను డిజిటలైజ్ చేయాలి

- కోర్ట్ కేసులు త్వరగా పరిష్కారం కావాలి - విఎంఆర్డిఏ కమిషనర్ పి.కోటేశ్వర రావు



సిరిపురం : విఎంఆర్డిఏ భూములు ఆక్రమితం కాకుండా గట్టి భద్రతను కల్పించాలని అందుకోసం ముందుగా మొత్తం భూములను digitalization చేయాలని విఎంఆర్డిఏ కమిషనర్ పి.కోటేశ్వర రావు తెలిపారు, శనివారం ఎస్టేట్ విభాగ అధికారులతో ఆయన సమీక్షించారు. భూములకు సంబందించిన రికార్డు పక్కాగా ఉండాలని, మొత్తం భూములతో కూడిన మ్యాప్ నుల తయారు చేయాలని , వెబ్లాండ్ తో సరిచూసుకోవాలని అందుకోసం అవసరమైతే ఒకరిద్దరు తహసీల్దార్లను డెప్యుటేషన్ పై నియమించుకోవాలని ఎస్టేట్ అధికారులకు ఆదేశించారు. నెలకొసారి రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి భూముల వివరాలను సరిచూసుకోవాలన్నారు అధికారుల మధ్య సమన్వయం పెంచడానికి చేపట్టవలసిన పనులపట్ల స్పష్టత వచ్చేలా ఎస్టేట్, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో ఒక అంతర్గత కమిటీ వేస్తున్నట్లు తెలిపారు . అనేక అంశాలపై కోర్ట్ కేసులు పడుతున్నాయని, ఇప్పటి వరకు వున్న కేసులు ,డిస్పోజ్ అయినవి, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అందజేయాలని సూచించారు. ఎస్టేట్ అధికారి రాజు పంచ గ్రామాల సమస్యలను లాండ్ పూలింగ్, వేపగుంట భూముల విషయాలను కమిషనర్ కు వివరించారు. ఇందులో పరిష్కా రం అయ్యే విషయాలను త్వరగా పరిష్కరించాలని సూచిస్తూ, లాండ్ పూలింగ్ అంశాన్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో ఎఓ సన్యాసి రావు, ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు





సింహాచలం :శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారిని శనివారం నాడు హై కోర్టు జడ్జి జస్టీస్ మనవీంద్ర రాయ్ మరియు పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మొదలుగువారు కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు . సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేసారు . అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ పులి రాము స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

# జి.ఎస్.టి. లో లాభదాయకతపైన అవగాహన సదస్సు

విశాఖపట్నం : నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరక్ట్ టాక్స్ నార్కోటిక్స్ జోనల్ కార్యాలయం, నరసింహనగర్, రైతుబజార్ దగ్గర, అక్కయ్యపాలెం, విశాఖపట్నం వారు జి.ఎస్.టి. లో యాంటి లాభదాయకత అనే అంశంపైన అవగాహన సదస్సు '' విశాఖపట్నం లోని తమ కార్యాలయం నందు నేడు (26 జూలై 2019)న నిర్వహించారు. ఈ సదస్సునకు హాజరైన వినియోగదారుల హక్కులు సంస్థ సభ్యులు, ప్రాక్టీసింగ్ చార్టర్డ్ అకౌంటెంట్స్, కాస్ట్ అకౌంటెంట్స్, రాష్ట్ర జి.ఎస్.టి. మరియు కేంద్ర జి.ఎస్.టి అధికారులను ఉద్దేశించి ఆర్.భాగ్యదేవి, టెక్నికల్ మెంబర్, నేషనల్ యాంటి-ప్రాఫిటింగ్ అధారిటీ, న్యూఢిల్లీ వారు ప్రసంగించారు. ఆర్.భాగ్యదేవి తమ ప్రసంగంలో వినియోగదారులు ప్రయోజనాలు కొరకు యాంటి-ప్రాఫిటరింగ్ చర్యల నియమావళి ఎలా ఉన్నాయో మరియు వినియోగదారులకు పన్ను రేటు తగ్గింపుల ప్రయోజనాలు మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్స్ ఏ విధంగా కల్పించవచ్చునో వివరించారు. తమ ఉత్తర్వులు ద్వారా అధారిటీ ప్రయోజనం పొందిన అనేక మంది మదింపుదారులు తమ ఖాతాదారులకు తిరిగి చెల్లింపులు చేసినట్లు విశదీకరించారు. నేషనల్ యాంటి-ప్రాఫిటరింగ్ అధారిటీ పదవీ కాలం మరొక రెండు సంవత్సరాల కాలంనకు పొడిగించినట్లు ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని యాంటి-ప్రాఫిటరింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలన చేస్తున్న స్క్రీనింగ్ కమిటీ సభ్యులైన డి. వెంకటేశ్వర రెడ్డి, సి.జి.ఎస్.టి కమీషనర్ మరియు జి.వెంకటేశ్వర్లు, ఎస్.జి.ఎస్.టి కమీషనర్ ఈ సదస్సులో పాల్గొన్నారు. ఇంకను బి.ఎ.వి.శ్రీనివాసరావు, అదనపు డైరెక్టర్ జనరల్ మరియు బి.సుమిదా దేవి , అదనపు డైరెక్టర్ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరక్ట్ టాక్స్ & నార్కోటిక్స్, విశాఖపట్నం వారు ఈ సమావేశానికి హాజరైనారు.

# ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి



గొలుగొండ: ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని గొలుగొండ హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి సూచించారు. శనివారం గొలుగొండ పోలీసుల ఆధ్వర్యంలో మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక యుపి పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి వనం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెట్లు పెరిగితేనే వాతావరణంలో సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపిటిసి గండెం ఈశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కెజియా, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయభాను
సంపాదకీయం

# నెరవేరిన భాజపా యత్నం

బీజేపీ నాయకుడు యెడియూరప్ప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో, కర్ణాటకలో అధికారంలోకి రావడానికి బీజేపీ చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు నెరవేరాయి. బీజేపీ గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మెజారిటీ లేకున్నా సరే, అధికారం చేపట్టి ఆ తరువాత వీలును బట్టి ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి మద్దతు కూడగట్టడానికి ప్రయత్నించింది. కానీ ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, జేడీఎస్ బలంగా ఉండటంతోపాటు, సుప్రీంకోర్టు జోక్యంతో నాటి ప్రయత్నం బెడిసికొట్టింది. మోదీ-అమిత్ షా దుందుడుకు విధానాలు తెలిసిన వారికి ఇంతకాలం కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వం నిలదొక్కుకోవడమే ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ విజ యం సాధించడమే కాదు, కర్ణాటకలోని 28 సీట్లలో రెండు తప్ప అన్నీ కైవసం చేసుకున్న తరువా త, ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోయకుండా సంయమనం పాటిస్తుందని ఊహించలేం. మెజారిటీ లేనప్పుడు సంకీర్ణాలు ఏర్పడటం, అవి విభేదాలతో కూలిపోవడం, ప్రతిపక్షం అధికారంలోకి రావ డం మొదలైనవి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సాధారణమే. కానీ బీజేపీ పెద్దలు- కొందరు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, వారి అభిమతమేమిటో స్పీకర్ కూడా తెలుసుకోలేని స్థితిలో, అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంలో వారిని మరో రాష్ట్రానికి తరలించి దాచిపెట్టి, రాష్ట్ర ప్రభుత్వాన్ని అత్యంత మొరటుగా కూలదోసిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. దాదాపు ఇరవై రోజుల అనిశ్చితి తరువాత బీజేపీ ప్రభుత్వం అతి కష్టమ్మీద ఏర్పడింది. కానీ ఈ క్రమంలో రాజకీయాలను అత్యంత అథమ స్థాయికి దిగజార్చింది. ప్రజాస్వామ్యవ్యవస్థలో గోప్యతకు తావులే దు. కర్ణాటక పరిణామాలు దేశంలోని ప్రాంతీయశక్తులకు కూడా ప్రమాదకర హెచ్చరిక. అనేక జాతులు, సంస్కృతులున్న విశాలమైన దేశంలో ప్రాంతీయశక్తులు వికసించడానికి భరోసా ఉండాలె. ప్రధాన స్రవంతి రాజకీయాలకు భిన్నంగా ఉండే భావజాలాలకు ఆమోదం ఉండాలె. బలహీనవర్గాలు అధికారం చేపట్టడానికి దారులు తెరిచిపెట్టాలె. దీనివల్ల ప్రజాస్వామ్యానికి మరింత విశ్వసనీయత ఏర్పడుతుంది. కానీ జాతీయ రాజకీయశక్తులు ఎదుగుతున్న పక్షాలను మొగ్గలోనే తుంచివేస్తూపోతే, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిధిలో పరివర్తన సాగదు. అంతర్జాతీయ ఒడంబడికలు మొదలుకొని, దేశ రాజకీయాల వరకు అన్నీ ప్రజలకు తెలిసే విధంగా బాహాటంగా జరుగవలసిందే. కానీ ఎమ్మెల్యేలను దాచిపెట్టడమే అత్యంత దారుణమైన విధానం యథాలాపంగా సాగుతున్నది. ఎమ్మెల్యేలు ధైర్యంగా ప్రజల మధ్య ఉండాలె. ఇటువంటి సంక్షోభ సమయంలో రాష్ట్రంలో ఉంటూ అవసరమైతే స్పీకర్‌ను కలుసుకోవాలె. తమ వైఖరిని ప్రజలకు వివరించాలె. దేశంలో సైనిక పాలన లేదు, చట్టబద్ధపాలన సాగుతున్న ది. రాష్ట్రంలో ఉండటం వల్ల వారికి ప్రమాదం ఏర్పడినా, ఒత్తిడులు వచ్చినా చట్ట ప్రకారం భద్ర త పొందవచ్చు. దీనికోసం అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. కానీ మరో రాష్ట్రానికి తరలిపోయి, రహస్య జీవనం సాగించడం ప్రజా ప్రతినిధులకు తగనిపని. ఇప్పు డు కర్ణాటక అసెం బ్లీ స్పీకర్ పరాయి రాష్ట్రంలోని శిబిరాలలో ఉన్న ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదిస్తారా లేక అనర్హులుగా ప్రకటిస్తారా అనేది చర్చానీయాం శం. స్పీకర్ నిర్ణయం నచ్చనివారు సుప్రీం కోర్టు ను కూడా ఆశ్రయించవచ్చు. కానీ రాజకీయ పక్షాల నాయకత్వాలు, ప్రజాప్రతినిధులే విలువలను పట్టించుకోనప్పుడు ఎన్ని రాజ్యాంగ నిబంధనలను రూపొందించినా ఫలితం ఉండదు. ప్రజాప్రతినిధులను వారి ఇష్టానికి విరుద్ధంగా పార్టీ విధేయతకు కట్టిపడేయడం కూడా ఆచరణలో సాధ్యం కాదు. ఇందుకు ఫిరాయింపు నిరోధక చట్టం వచ్చిన నాటి నుంచి చెప్పుకోవడానికి అనేక ఉదంతాలు ఉన్నాయి. ప్రజాప్రతినిధి తమ ప్రజలకు జవాబుదారీగా, పార్లమెంటులో స్వేచ్ఛగా వ్యవహరించే విధంగా ఉండాలె. ఫిరాయింపుల సంస్కృతిని అరికట్టాలంటే రాజకీయ విలువలను పరిరక్షించడం ద్వారానే సాధ్యం. కానీ ప్రజా ప్రతినిధుల స్వేచ్ఛను కట్టడి చేయడం ద్వారా కాదు. ఇటువంటి కీలక అంశాలను రాజకీయ పక్షాల నాయకులు చర్చించి పరిష్కరించాలె. కానీ రాజకీయపక్షాల నాయకత్వాలే ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ విలువల పతనానికి దోహదపడుతున్నాయి. కర్ణాటక పరిణామాలు దేశంలోని ప్రాంతీయశక్తులకు కూడా ప్రమాదకర హెచ్చరిక. అనేక జాతులు, సంస్కృతులున్న విశాలమైన దేశంలో ప్రాంతీయశక్తులు వికసించడానికి భరోసా ఉండాలె.

# పాక్ బస్సు డ్రైవర్ కొడుకు.. బ్రిటన్ ఆర్థిక మంత్రి



లండన్: పొట్టకూటి కోసం బ్రిటన్‌కు వలసపోయి బస్సు డ్రైవర్‌గా పనిచేశాడో వ్యక్తి. ఆ వ్యక్తి కుమారుడు నేడు అదే దేశానికి ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనే సాజిద్ జావిద్. బ్రిటన్ కొత్త ప్రధాని బోరిస్ జాన్సన్ కేబినెట్‌లో దేశ ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

సాజిద్ పుట్టకముందే వారి కుటుంబం బ్రిటన్‌కు వలసవచ్చింది. తొలుత చిన్న చిన్న దుకాణాలు నడిపిన సాజిద్ తండ్రి ఆ తర్వాత బస్సు డ్రైవర్‌గా చేరారు. ఆర్థిక శాస్త్రం, రాజకీయాల్లో డిగ్రీ పూర్తి చేసిన సాజిద్ పలు బ్యాంకుల్లో పనిచేశారు. డాయిష్ బ్యాంక్‌లో డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ వంటి కీలక బాధ్యతలను నిర్వహించారు. 18ఏళ్ల పాటు బ్యాంకింగ్ రంగంలో పనిచేసిన ఆయన.. 2009లో రాజకీయాల్లోకి అడుగుపెడుతూనే కన్జర్వేటివ్ పార్టీలో చేరారు.

2010లో జరిగిన ఎన్నికల్లో బ్రోమ్స్‌గ్రోవ్ నుంచి ఎంపీగా గెలిచారు. 2015లో జరిగిన ఎన్నికల్లోనూ మరోసారి గెలిచిన సాజిద్.. అప్పటి ప్రధాని డేవిడ్ కామెరూన్ కేబినెట్‌లో తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది మాజీ ప్రధాని థెరిసా మే సాజిద్‌ను హోంమంత్రిగా నియమించారు. ఈ పదవి చేపట్టిన తొలి మైనార్టీ రాజకీయ నాయకుడు ఈయనే కావడం విశేషం. తాజా కేబినెట్‌లో కీలకమైన ఆర్థికశాఖ పగ్గాలు అందుకున్నారు.

పాకిస్థాన్‌కు చెందిన మరో బస్సు డ్రైవర్ కుమారుడు సాధిక్ ఖాన్ లండన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 2016లో సాధిక్ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ పదవి చేపట్టిన తొలి ముస్లింగా ఘనత సాధించారు.

# రోహిత్-కోహ్లీ విభేదాలుమీడియా సృష్టే!




ముంబయి: టీమిండియా సారథి విరాట్ కోహ్లీ, ఉప సారథి రోహిత్ శర్మ మధ్య విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలను క్రికెట్ పాలకుల కమిటీ అధినేత వినోద్ రాయ్ కొట్టిపారేశారు. అవన్నీ మీడియా సృష్టేనని స్పష్టం చేశారు. వారిమధ్య ఎలాంటి అభిప్రాయబేధాలు లేవని వెల్లడించారు. ఈ కథనాలన్నీ మీరు సృష్టించనవే అని రాయ్ తెలిపారని ఓ ఆంగ్ల మీడియా వెబ్‌సైట్‌లో రాశారు.

ప్రస్తుతం కోహ్లీ, రోహిత్ మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరాయని రోజూ వార్తలు వస్తున్నాయి. కోహ్లీ, అనుష్క ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను హిట్ మ్యాన్ అన్‌ఫాలో చేశాడు. ఆ తర్వాత అనుష్కశర్మ ఓ సందేశం పెట్టడంతో విభేదాలు నిజమేనని అనిపించింది. కోచ్ రవిశాస్త్రి, సారథి విరాట్ కోహ్లీ ఇద్దరూ కలిసి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని రోహిత్ భావిస్తున్నాడట. ప్రపంచకప్ గెలిచే అవకాశాలు ఉన్నా వారిద్దరి నిర్ణయాల వల్లే సెమీస్‌లో నిష్క్రమించాల్సి వచ్చిందని అభిప్రాయపడుతున్నాట. జట్టులో సగం మంది అతడికి మద్దతుగా ఉన్నారనీ సమాచారం. ఏదేమైనప్పటికీ కోహ్లీ, రోహిత్ బహిరంగంగా మాట్లాడితేనే ఈ వివాదానికి శుభంకార్డు పడుతుంది.

# ఆకాశంలో పెద్ద శబ్దం.. ఏంటని చూస్తే..!



మధుబని: బిహార్‌లోని మధుబని జిల్లాలో ఆకాశంలోంచి పడిన ఒక ఉల్క స్థానికుల్ని ఆశ్చర్యానికి గురిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు జిల్లా కలెక్టర్ శిర్సత్ కపిల్ అశోక్ మీడియాకు వెల్లడించారు. రైతులు పొలంలో పని చేసుకుంటుండగా అకాస్మాత్తుగా ఆకాశంలో పెద్దశబ్దం వచ్చింది. దీంతో రైతులు ఏంటని చూస్తే బండరాయి మాదిరిగా ఉన్న ఒక పదార్థం పెద్దగా శబ్దం చేస్తూ ఆకాశంలోంచి దూసుకువచ్చి పొలంలో పడింది. ఈ ఘటనతో రైతులు ఎంతో భయాందోళనకు గురయ్యారు. అది భూమిలో పడిన స్థలంలో నాలుగు అడుగుల లోతుకు దూసుకెళ్లగా, గ్రామస్థుల సాయంతో బయటికి తీశామన్నారు. అనంతరం దాన్ని పరిశీలించిన గ్రామస్థులు ఆ రాయికి ఆకర్షణశక్తి చాలా ఎక్కువగా ఉందని, దాని బరువు 33 పౌండ్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ పదార్థాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు ఉల్క లక్షణాలు ఉన్నాయని విశ్లేషించారు. సాధారణంగా ఉల్కలు అనేవి దుమ్ము, రాయి లాంటి కణాలను కలుపుకుని ఒక గట్టి పదార్థంగా ఏర్పడుతాయని అన్నారు. ఈ ఉల్కని అధికారులు పట్నాలోని మ్యూజియానికి తరలించగా అక్కడ బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ దాన్ని పరిశీలించారు.

తమిళనాడులో 2016 సంవత్సరంలో ఇలాగే ఆకాశంలోంచి ఒక రాయి లాంటి పదార్థం పడి బస్సు డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఆ డ్రైవర్‌పై పడింది ఉల్క అని అప్పట్లో కొందరు పేర్కొనగా.. యూఎస్‌లోని నాసా పరిశోధన కేంద్రం అది ఉల్క కాదని నమ్మకండి అని వెల్లడించింది. 2013 ఫిబ్రవరిలో కూడా రష్యాలో ఒక ఉల్క పడడంతో దాదాపు 1200మంది గాయాలపాలై, వేల మంది ఆవాసాలను కోల్పోయారు.

# డిచ్‌పల్లిలో ఎలుగు బంటి బీభత్సం

డిచ్‌పల్లి: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి)లో ఎలుగుబంటి బీభత్సం సృష్టిస్తోంది. పొదల్లో దాక్కున్న ఎలుగును పట్టుకొనేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దాన్ని పట్టుకొనేందుకు హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కు నుంచి రెస్క్యూ బృందం ధర్మారం గ్రామానికి చేరుకుంది. ఆ ఎలుగును ఎలాగైనా పట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. ఈ ఎలుగుబంటి ఈ రోజు ఉదయం 9గంటల సమయంలో ముగ్గురిపై దాడిచేయడంతో వారిని నిజామాబాద్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

## కవి సమయం

### శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వాములు వారి సన్నిధి

నీ వుంటే కొండ
నీ కొండ నిండ
హరిత వనాలు ॥నీ॥

మీ గుట్ల నేల
ఆ మిట్టవేళ
చల్లదనాలు ॥మీ॥

చిలుకులు చెన్నొలిచి
కళలీడాయి;
చెమకులు నగిషీలు
హరివాసము;
వైకుంఠ నాదునికి వైభోగము. ॥నీ॥

పొద్దొడగానే బుద్ధిని గొనుచు
శుద్ధులతో భక్తి రావము. ॥పొ॥
చిత్తం నింపి చేతులెత్తి

హరిని వేడుతు త్రోవపొడుగున;
వెలుగులతో ఆరాధన అందమున్నది
స్వామి సన్నిధి; ముక్తి పదమున
వెలకట్టరానిది;
పలకులతో భక్తి పదము
మ్రోగుచున్నది. ॥నీ॥

...రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : ఏకాదశి ప.3.01; రోహిణి సా.4.40; ఉ.వ.8.35ల 10.12; రా.వ.10.13ల 11.48.

ఆదివారం 28-07-2019

**మేషం** : ఉద్యోగస్తులు తోటివారి కారణంగా ఒత్తిడి, పనిభారం అధికం అవుతాయి. కొబ్బరి, పండ్లు, పూలు వ్యాపారులకు లాభదాయకం. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. కొన్ని సంబంధాలు మీకు అనుకూలంగా మారి మిమ్మల్ని ఆనందంలో ముంచెత్తుతాయి. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు. **వృషభం** : దైవ, సేవా కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు. స్త్రీలకు ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన బలపడుతుంది. ఉమ్మడి, సొంత వ్యాపారాల అభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. ఎలక్ట్రికల్, కంప్యూటర్ రంగాల వారికి మిశ్రమ ఫలితం. **మిధునం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. సన్నిహితులతో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. క్రయ విక్రయాలకు అనుకూలంగా ఉంటుంది. విదేశాల నుంచి అవకాశాలు లభిస్తాయి. మీ వ్యక్తిగత విషయాల బయటకు వ్యక్తం చేయకండి. ఆకస్మికంగా బిల్లులు చెల్లిస్తారు. **కర్కాటకం** :ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, ఇతరత్రా చెల్లింపులు జరుపుతారు. ఇతరులు మీ నుంచి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తారు. వృత్తి, వ్యాపారాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. చేతి వృత్తుల వారికి ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. మీ సంతానం కోసం ధనం వ్యయం చేస్తారు. **సింహం** : నూతన వ్యక్తుల పరిచయం మీకు సంతృప్తి నిస్తుంది. సన్నిహితులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. మీ మాట తీరు చమత్కార ధోరణి వలన అందరినీ ఆకట్టుకోగలుగుతారు. గృహంలో నూతన విషయాలు చర్చకు వస్తాయి. రుణంమ కోసం చేసే యత్నాలు అతి కష్టం మీద ఫలిస్తాయి. **కన్య** : ఆర్థిక ఇబ్బందులు మిత్రుల సహకారం వలన సమసిపోతాయి. విద్యా విషయాలలో శ్రద్ధ కనబరుస్తారు. చిత్ర పరిశ్రమ, పారిశ్రామిక వర్గాల వారికి కొత్త సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. స్త్రీలు విలువైన వస్తువులను సమకూర్చుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు మిత్రుల సహకారం వలన సమసిపోతుంది. **తుల** : ( కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. వ్యాపారాల్లో అభివృద్ధి ఉంటుంది. సాహిత్య సంబంధిత విషయాలపై శ్రద్ధ వహిస్తారు. దంపతుల మధ్య సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. మెళకువ వహించండి. కళాత్మక విలువలకు ప్రోత్సాహమిస్తారు. **వృశ్చికం** : లాయర్లకు రాణింపు. ఇతరుల వివాదాలలో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఒక సమాచారం పొరపాటు వలన ఆందోళన చెందుతారు. ఆహార వ్యవహారాలలో మెళకువ అవసరం. క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు పై అధికారుల వలన సమస్యలు తలెత్తుతాయి. వ్యాపార విషయంలో ఇతరుల జోక్యం నష్టాన్ని కలిగిస్తుంది. విదేశీ ప్రయాణాలకు తగిన ఏర్పాట్లు జరుగుతుంది. షేర్ వ్యాపారస్తులకు ఆందోళన పెరుగుతుంది. వాహనం కొనుగోలుకై చేయు యత్నాలు ఫలిస్తాయి. దైవ, సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **మకరం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి తప్పదు. భాగస్వామిక చర్చలలో మీ ప్రతిపాదనలకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఓ మంచి వ్యక్తి అభిమానాన్ని పొందుతారు. తల ఎముకలకు సంబంధించిన చికాకులు తలెత్తినా నెమ్మదిగా సమసిపోగలవు. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరుతుంది. **కుంభం** :విద్యా, వైజ్ఞానిక రంగంలోని వారికి శుభం చేకూరగలదు. అపరాలు, ధాన్యమ స్టాకిస్టులకు, వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. గృహ నిర్మాణ పనుల్లో సంతృప్తి కానరాగలదు. బాధ్యతలు పెరిగినా మీ సమర్థతను నిరూపించుకుంటారు. మిత్రులను కలుసుకుంటారు. ఆలయాలను సందర్శిస్తారు. **మీనం** : నూతన మిత్రులతో పరిచయం కొత్త ఆశలను చిగురింప చేస్తుంది. ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. ఉద్యోగస్తులు అదనపు బరువు, బాధ్యతలు స్వీకరిస్తారు. వ్యవసాయ రంగంలోని వారు వాతావరణం మార్పుల వల్ల ఆందోళనకు గురవుతారు. తలపెట్టిన పనిలో సఫలీకృతులవుతారు.

# భక్తి వాఙ్మయంలో భజగోవిందం

సంకీర్తన



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడు తోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరా వతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంధ్), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధ పడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచర ణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనం దినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.




# ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాఖపట్నం : 'స్ఫూర్తి' సేవాసంస్థ అందిస్తున్న సేవలలో భాగంగా ప్రతీ నెల ఆఖరు ఆదివారం(నేడు) ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించెదరు. పెందుర్తి దగ్గరున్న 'సరిపల్లి' గ్రామంలో గల 'శ్రీ సాయి బాలాజీనగర్ లే అవుట్' గల 'స్ఫూర్తి సేవా సదన్' భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ప్రముఖ వైద్యులు డా.బి.వి.భాస్కర్ (బిహెచ్ఎంఎస్) కెజిహెచ్ దగ్గరున్న చందన హోమియో క్లినిక్ నుండి వచ్చి పరీక్షలను నిర్వహించెదరు. డాక్టర్ సలహా మేరకు అందరికి ఉచితంగా మందులు 'స్ఫూర్తి' సేవా సంస్థవారు ఇచ్చెదరు. కావున ఈ సదవకాశమును అందరూ ఉపయోగించుకోవలసినదిగా కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీష్ తెలిపారు.

## పెద్దాపురం డియస్పిగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ



పెద్దాపురం : పెద్దాపురం డియస్పిగా అరిటాకుల శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులలో ఉన్న చిలకా వెంకట రామారావు బదిలీపై విఆర్కి వెళ్ళడంతో ఆయన స్థానంలో ఎసిబిడియస్పిగా ఉన్న శ్రీనివాసరావు పెద్దాపురం డియస్పిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, సబ్ డివిజన్లో నేరాలు అదుపుకు, శాంతి భద్రతలను పరిరక్షణకు, చర్యలు చేపట్టగలనన్నారు. సబ్ డివిజన్లో సిఐగా విధులు నిర్వహించిన నేపథ్యంలో, ప్రజలతో సత్సంబంధాలు కలిగి వున్నానని, మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని డియస్పి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం డియస్పి శ్రీనివాసరావుని, డివిజన్లోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.



పెదవాల్తేరు రైతు బజారును శుక్రవారం సందర్శించిన అగ్రికల్చర్ మార్కెటింగ్ ఈఈ జి.వి.రమేష్కుమార్, డిఇ మార్కెటింగ్ రవిప్రసాద్ మరియు మార్కెటింగ్ సహాయ సంచాలకులు ఎం.కాళేశ్వరరావు. రైతుబజారు ఈఓ పి.జగదీశ్వరరావు, సన్స్టాఫ్ నరేష్ని సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. రైతుబజార్ సమస్యలు పరిష్కరించే దిశగా ఇంజనీర్శాఖ వారిని ఆదేశించడం జరిగినది.

# పెద్దాపురం మున్సిపల్ కమిషనర్గా జి.శేఖర్



పెద్దాపురం : పెద్దాపురం మున్సిపల్ కమిష నర్గా జి.శేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన బి.ఆర్.శేషాద్రి గుంటూరుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో రాజమహేంద్ర వరం, ప్రాంతీయ పురపాలక, సంచాలకుల కార్యాలయం సూపరింటెంట్గా విధులు నిర్వ హిస్తున్న శేఖర్ బదిలీపై పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కమిషనర్గా తొలిసారి పెద్దాపురం రావడం జరగిందని, అందరి సహకారంతో పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పట్టణ పారిశుధ్యం మెరుగుపరచ డంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని శేఖర్ అన్నారు. తొలుత కార్యాలయం, ఉద్యోగులు, సిబ్బంది, కమి షనర్ని కలిసి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ కమిషనర్గా శేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

# 50 శాతం వరకు రాయితీపై ఆప్కో వస్త్రాలు

## - నెలరోజుల్లో 50 లక్షల వ్యాపార లక్ష్యం

విశాఖపట్నం : వినియోగదారులకు 30- 50 శాతం ప్రత్యేక రాయితీతో కూడిన నెల రోజుల వస్త్ర ప్రదర్శన ఆప్కో శ్రావణ మాసం సందర్భంగా శనివారం నుంచి ప్రారంభించింది. డైమండ్ పార్క్ దరి కోపరేటివ్ ఎంప్లాయిస్ ఎన్ జిఓ హోంలో ఈ ఎగ్జిబిషన్ ను డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ టి జగదీశ్వర రావు, ఆప్కో బోర్డు డైరెక్టర్ ఎం సత్యనారాయణ మేనేజర్ బి విశ్వేశ్వరరావు, కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు సన్ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కళాకారులచే మగ్గంపై నేసిన పోచంపల్లి, ఇక్కత్ పట్టు, ప్యూర్ సిల్క్, నారాయణ పేట పట్టు, ఉప్పాడ పట్టు చీరలు 50 శాతం రాయితీపై విక్రయిస్తున్నట్టు చెప్పారు. శ్రావణ మాసం సందర్భంగా మగువలు మెచ్చే వివిధ వెరైటీలు ఈ ప్రదర్శన లో ఉంచామని తెలిపారు. కాటన్, మంగళగిరి, వేంకటగిరి జరీ చీరలు, పోచంపల్లి, చీరాల డ్రెస్ మెటీరియల్స్, పంచెలు, షర్టింగ్, కార్పెట్లు మొదలైనవన్నీ రాయితీలో లభిస్తాయని పేర్కొన్నారు. ఏటా దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలకు మాత్రం నిర్వహించే ఈ ప్రత్యేక ప్రదర్శన ఈ సారి ఆషాడ, శ్రావణ మాసాల్లో కూడా వినియోగదారుల సౌకర్యార్థం నిర్వహిస్తున్నామని మేనేజర్ బి. విశ్వేశ్వర రావు తెలిపారు. చేనేత కార్మికులను ప్రోత్సహించే దిశలో రాయితీపై ఆప్కో అందిస్తున్న ఈ వస్త్రాలు కొనుగోలు చేసి వారికి ఉపాధికి తోడ్పాటు నివ్వాలని కోరారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

చోడవరం : మండలంలోని అంకు పాలెం గోవిందమ్మ కోలనీ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి.స్వామి తదితరులు కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దేశానికి కలాం చేసిన సేవలు భావి తరాలకు ఆదర్శ మన్నారు.

ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు లక్ష్మీకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ఎన్హెచ్ఎఐ అధికారులుపై జివియంసి అధికారులు చర్యలు తీసుకోవాలి



పరవాడ: నిభందనలుకు విరుద్ధంగా అగనంపుడి టోల్ ప్లాజ్ ను నిర్వహిస్తున్న ఎన్ హెచ్ ఎఐ అదికిర్లుపై జివిఎంసి అదికారు చర్యలు తీసికోవాలనీ సినియర్ సిటిజన్ రాష్టఉత్తమ ఉపాధ్యాయుడు బొండాఅప్పారావు డిమాండ్ చేసారు.శనివారము శ్రీనగర్ కోలనీలో వెల్ఫర్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించబడీన ఈసమావేశంలో బొండా అప్పారావు మాట్లడుతూ జివిఎంసి వారు ప్రజలు వద్ద, పరిశ్రమలు వద్ద, వాణిజ్యనంన్దలం, కార్పోరేటం సంస్థలు,వాణిజ్యసంస్దలు వద్ద ఇంటిపన్ను, వాటర్, విఎల్ టి పన్నులు ద్వారా కోట్లాది రూపాయాలును ప్రజలుబారాన్ని భరిస్తున్నారు. టోల్ ప్లాజాను నిభందనలుకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఎన్ హెచ్ ఎఐ అదికార్లు పై చర్యలు తీసికోవాలనీ కోరారు.ఎడిసిచైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లడుతూ రాజకీయాలుకు అతీతంగా పోరాటము చేసే అవశ్యకతఎంతో అవసరమనీ అన్నారు.ఈ కార్యక్రమంలోవెల్ఫర్ అసోసియేషన్ అద్యక్షుడు దెముడు,కార్యదర్శి విశ్వనాదం మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంట్ సదస్సులు కాలేజీల్లో అవసరం: ఎం.పి.బెల్లాన చంద్రశేఖర్

## సహజసిద్ధంగా యూత్ పార్లమెంట్ నిర్వహణ... అదిరిన ప్రశ్నోత్తరాలు





విజయనగరం : యువత విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సంభాషణా చాతుర్యం పోటీప్రపంచంలో అవసరని విజయనగరం లోక్సభ సభ్యులు బెల్లాల చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక బియిడి కాలేజీలో యు.ఎన్.వాలంటీర్స్, కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖకు చెందిన నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా యూత్ పార్లమెంట్ ను నిర్వమిం చాయి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ భవిత యువతపై ఆధార పడిందని, వారి శక్తి సామర్థ్యాలు అవసరమని, పార్లమెంట్ స్వరూప, స్వభావాలు, నిర్వహణ తదితర అంశాలు విద్యార్థులకు తెలియజేసేందుకు సదస్సులు వినియోగపడతాయని అన్నారు. ప్రతి కాలేజీలో వారానికి ఒకరోజు ఈ తరహాలో సదస్సులు నిర్వహించాలని అభిలాషించారు. పార్లమెంట్ను జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రాజకీయాల పట్ల సదభిప్రాయం ప్రజల్లో లేదని అన్నారు. యువత రాజకీయాల్లోకి వస్తేనే మార్పు సాధ్యమని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు. నెహ్రూ యువ కేంద్రం సమన్వయ అధికారి విక్రమాధిత్య మాట్లాడుతూ 50మంది వివిధ కాలేజీలకు చెందిన డిగ్రి, పి.జి విద్యార్థులు రెండురోజులపాటు నిర్వహిస్తున్నారని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిలో ఇద్దరిని ఎంపిక చేసి జాతీయ స్థాయి యూత్ పార్లమెంటుకు పంపిస్తామన్నారు. పార్లమెంట్లో ఎనూతన పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకారంతో పాటు ప్రశ్నోత్తర సమయం, జీరో అవర్ తదితర అంశాలతో పాటు మహిళలపై జరుతుగున్న అకృత్యాలు, విద్యావ్యవస్థలో లోపాలు, వ్యవసాయ రంగం, ప్రత్యేక హెూదా తదితర అంశాలపై చర్చించారు. దీనికి న్యాయనిర్ణేతలుగాడిపిఆర్ఓ డి.రమేష్, ఎం.ఆర్.డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగమణి, డా.ఏ.సరోజ వ్యవహరించారు.

# 2 నుండి శ్రీక్షేత్రమ్లో శ్రావణమాస ఉత్సవాలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆగస్టు 2వ తేదీ శుక్రవారం నుండి 30వ తేదీ శుక్రవారం వరకు శ్రావణ మాస ఉత్సవాలు నిర్వహించనున్నామని దేవాలయం ధర్మకర్త ఉమా బాలాజీ అన్నారు. శనివారం ఉదయం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ ఆహ్వానప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 2వ తేదీన సామూహిక లక్ష పసుపుకొమ్ముల పూజ, 3వ తేదీన గోదాదేవికి విశేష అభిషేకము, 6వ తేదీన సుదర్శన హెూమము, 9వ తేదీన సువర్ణ పుష్పార్చన, 15వ తేదీన సహస్ర దీపాలంకరణ, ఊంజల్సేవ, 16వ తేదీన సామూహిక కుంకుమార్చన, 23వ తేదీన అష్టలక్ష్మీ వ్రతము, 25న ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటాయని అన్నారు.


## PUBLIC CAUTION

Under the instructions of my client, The Vizagapatam Diocesans Corporation Pvt. Ltd, GVMC limits, #13-1-1, Maharanipet, ward No.19, Visakhapatnam. I am herewith publishing the following caution notice to general public of Gnanapuram.

My client is a Catholic Missionary organisation under the care and custody of The Vizagapatam Diocesan Corporation Pvt. Ltd, which was established in the year 1853 and the land of Gnanapuram from survey No. 292 to 296 is under their care and custody. The said land was developed for Churches, Schools, Colleges, other educational institutions, play grounds and part of the land was ceded/leased to the believers of Catholic faith and later my client has developed facilities with missionary funds. Now the organization has established 3 churches, 14 educational institutions attached with 3 play grounds as educational hub and one Home for destitute.

My client came to know that some of the anti social elements are trying to enter in to these leased houses (dwelling areas) to organise liquor shops and prostitution which is contrary to the public of Gnanapuram and also against the principles of Christian missionaries. Previously the people of Gnanapuram took out protest against wine shops and restricted the liquor shops. Therefore the public of Gnanapuram are strictly follow the Caution by not allowing sub lease to third parties, failing which the organization shall take stringent action by cancellations of lease rights.

B.K.Joseph
Advocate
+919030394606


# గ్రామాలలో వీధి కుక్కలు స్వైరవిహారం

## - జన్నవరంలో ఇద్దరికి కుక్క కాటుతో గాయాలు - గోవాడలో లేగదూడలపై దాడులు - ఆందోళన చెందుతున్న ప్రజలు

చోడవరం : చోడవరం పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను బెబేలెత్తిస్తున్నాయి. వీధులలో గుంపులుగా తిరుగుతూ పాదచారులు, వాహనదారులపై వెనుక పరుగులు తీస్తూ దాడులకు తెగబడుతూ పలువురుని గాయాలు పాలు చేస్తున్నాయి. మరో వైపు పంట పొలాలలో కళ్ళాల వద్ద లేగ దూడలను వదలడం లేదు. రాత్రి వేళల్లో ఎవరూ లేని సమయంలో ఆవు పెయ్యిలపై దాడులు చేస్తూ మట్టు బెడుతున్నాయి. మండలంలోని జన్నవరం గ్రామానికి చెందిన యువకులు బి.వెంకటరావు, అల్లి శ్రీనులపై శనివారం ఉదయం వీధికుక్కలు దాడి చేయడంతో తీవ్రగాయాలవడంతో చోడవరం సి.హెచ్.సిలో చేరి వైద్యం పొందారు. అలాగే గోవాడ గ్రామంలో గొల్లవిల్లి అప్పారావుకు చెందిన ఆవు పెయ్యిపై శుక్రవారం రాత్రి వీధికుక్కలు మూకుమ్మడి దాడి చేయడంతో మృత్యువాత పడింది. ఇలా నెల రోజుల వ్యవధిలో పదుల సంఖ్యలో ఆవు పెయ్యిలు మృత్యువాత పడటంతో తీవ్రంగా నష్టపోవలసి వస్తుందని పాడి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల దాడిలో పెయ్యిలు చనిపోవడం వలన ఆవులు పాలు ఇవ్వడం లేదని, దీంతో పెయ్యిలు నష్టపోవడమే కాక, ఆర్థికంగా రైతులు నష్టపోవలసి వస్తుందని, సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



గోవాడలో వీధి కుక్కల దాడిలో మృతి చెందిన ఆవు పెయ్యి వద్ద బాధిత రైతు



చోడవరం పట్టణంలో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు.

# నేడే మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 86వ జన్మదిన వేడుకలు




విశాఖపట్నం : తమిళ నాడు మాజీ గవర్నర్, మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య 86వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వాసవి చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 32 వాసవి సంస్థలు సారథ్యం లో ఆయనకు ఘనంగా సత్కరించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు పాలూరి శేషమాంబ తెలిపారు.

శనివారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 29న సాయం త్రం ఐదున్నర గంటలకు సీరి పురం వుడా చిల్డన్ థియేటర్ ఎరీనాలో ఘన సన్మానం నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రముఖ రాజకీయ వేత్తగా, సామాజిక సేవకులుగా, విద్యావేత్తగా అనేక సంవత్సరాలపాటు ప్రజలకు విశేష సేవలందించిన కొణిజేటి రోశయ్య అందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలిచారని తెలియజే శారు. ఆయన సేవలను గుర్తిస్తూ 86వ జన్మదినం పురస్కరించుకొని ఘన సన్మానం చేస్తున్నామని తెలి పారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రోశయ్య అభిమానులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ కార్యదర్శి కె.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట తమ ఫౌండే షన్ ఏర్పాటు చేశామని, ఈ ఫౌండేషన్ ద్వారా యువ తకు వ్యాపారాలు, పరిశ్రమలు కొత్తగా స్థాపించడానికి వివిధ రంగాల ప్రముఖులతో శిక్షణా కార్యక్రమాలు నిరంతరం నిర్వహి స్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్ర మాలకు కొణిజేటి రోశయ్య తమ అమూల్యమైన సలహాలిస్తూ ప్రోత్సహించడం జరిగిం దన్నారు.

ఈ సమావేశంలో వాసవి చైతన్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ శివయ్య, పూర్వ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ నియామక పరీక్షలు ఏపీలోనే నిర్వహించాలి




గాజువాక: విశాఖ ఉక్కుకర్మాగారంలోని నియామకాలకు సంబంధించిన పరీక్షలను ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించాలని స్టీల్‌ప్లాంట్ సిఐటియు నాయకులు డిమాండ్ చేసారు. శనివారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్టీల్ సీటూ అధ్యక్షులు జె.అయోధ్యారాం పాల్గొని మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ కు సంబంధించిన నియామక పరీక్షలను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్న అలోచనని ఉక్కు యాజమాన్యం విరమించుకోవాలని, దీనికి సిటు పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సెయిల్‌లోని స్టీల్‌ప్లాంట్ లోని నియామకాలకు వారి సొంత రాష్ట్రంలలో పరీక్షలు నిర్వహిస్తుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ మాత్రం దేశవ్యాప్తంగా పరీక్షలు నిర్వహిస్తామని నోటిఫికేషన్ జారీ చేయడం దారుణమని అన్నారు. జూనియర్ ట్రైనీ, ఓసియం ట్రైనీల నియామకాలకు ఈ నెల విడుదల చేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. సిటు ప్రధాన కార్యదర్శి వైటిదాస్ మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితులకు నియామకాలలో 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉపాది కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఉక్కుయాజమాన్యం తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. గతంలో నియామక పరీక్షలలో స్థానిక అంశాలపై 15ప్రశ్నలు ఇచ్చేవారిని, కాని ఆపద్దతిని యాజమాన్యం రద్దుచేసారని, తిరిగి ఆ పద్దతిని కొనసాగించి స్థానికులకు న్యాయం చేయాలని కోరారు. గనులకు సంబంధించి మ్యాన్‌పవర్‌ను కాంట్రాక్టర్లుకు అప్పగిస్తూ నోటిఫికేషన్లు విడుదల చేయడంపై తప్పుపట్టారు. శాశ్విత ప్రాతిపదికన నియామకాలను చేపట్టాలని లేనియెడల ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులు యు.మరిడయ్య, పి.అప్పలరెడ్డి, వి.వి.జిఎస్‌డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7 న సింగర్ మనోకు వీ టీమ్ ఆధ్వర్యంలో

# "స్వరచక్రవర్తి జాతీయ పురస్కారం"



విశాఖపట్నంః గోడ పత్రిక ఆవిష్కరించిన పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు, వీ ఎం ఆర్ డీ ఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాసరావు. తెలుగు సినీ సంగీత చరిత్రలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్న స్వరచక్రవర్తి జయంతి సందర్భంగా ప్రతి ఏటా ఒక్కో సంగీత దిగ్గజానికి "స్వర చక్రవర్తి జాతీయ పురస్కారం అందచేయనున్నట్టు వీ టీమ్ చైర్మన్ వీరుమామ తెలిపారు.

ఈ సంవత్సరం నుండి మొదలుపెడ్తున్న ఈ కార్యక్రమం సంగీత దర్శకులు కోటి గారి సహకారం తో చేయనున్నట్లు తెలిపారు.

విశాఖ పైన కోటి గారికి ఉన్న మమకారంతో ఈ పురస్కార కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహించడానికి శ్రీకారం చుట్టామని అన్నారు. సుమారు 10 మంది సినీ నేపథ్య గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ,గురజాడ కళాక్షేత్రం లో కార్యక్రమం ఉంటుందని.మరిన్ని వివరాలు త్వరలో తెలుపుతామని అన్నారు.శ్రీ అవంతి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ పర్యాటక శాఖ మరియు,సాంస్కృతిక శాఖ నుండి కూడా సహకరిస్తామని అన్నారు, ద్రోణం శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయటానికి మనకి గురజాడ మంచి వేదిక అని .ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా తలపెట్టాలని తెలిపారు, అనంతరం గోడ పత్రిక ఆవిష్కరించారు.

కార్యక్రమం లో కొయ్య ప్రసాద్ రెడ్డి, కోలా గురువులు, వంశి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

## మత్యకార నాయకుడు బుడ్డా నీలకంఠం హెచ్చరిక



విశాఖపట్నం : అనేక సంవత్స రాలుగా వేలాదిమంది మత్స్యకారులకు ఉపాధి ఇస్తున్న ఫిషింగ్ హార్బర్ ను టెర్మినల్ కంటైనర్ విస్తరణ కోసం కుదిస్తే సహించేది లేదని మత్స్యకార్మిక సంఘం, మత్య కార నాయకులు బుడ్డా నీలకంఠం హెచ్చరించారు. మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఫిషింగ్ హార్బర్ వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి స్థానిక మత్స్యకారులకు ఎటువంటి సమాచారం లేకుం డా విసిటీ యొక్క కంటైనర్లు నేరుగా బెర్త్ వద్దకు వెళ్లడానికి,అక్కడి నుంచి బయటకు రావడానికి హార్బర్ ఆవరణలో ఉన్న గోడను పగులగొట్టి గేట్లు పెట్టడం దుర్మార్గమని అన్నారు. వారి వాహనాల రాకపోకలకు వీలుగా ఉండేందుకు హార్బర్ రోడ్ల పై డివైడర్లను పెట్టడంతో ఇరుకుగా ఉన్న ఈ రోడ్ మరింత ఇబ్బందికరంగా మారిం దన్నారు. దీని వలన విసిటీ ఆక్రమణతో ఫిషింగ్ హార్బర్ కనుమరుగై మత్స్యకారుల జీవన మనుగడ ప్రశ్నార్థకంగా తయారైందని అన్నారు. మత్స్యకారుల సమస్యలు అర్థం చేసుకుని సంబంధిత అధికారులు ఇప్పటికైనా డివైడర్లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. 1976 లో నిర్మాణం జరిగి 200 బోట్లు ఉన్న కాలంలో ఈ హార్బర్ ను ఏర్పాటు చేశారని ప్రస్తుతం 800 మర పడవలు, 1500 ఇంజిన్ బోట్లు, 500 సంప్రదాయ మత్స్యకారులు ఉపయోగించే నాటు

వీసీటీ ఆక్రమణల వల్ల ఫిషింగ్ హార్బర్ ప్రాధాన్యత తగ్గిందని తమ జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలను విసిటీ మానుకోవాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరించారు. ఈ దీక్షలో యూనియన్ నాయకులు కోలా గురువులు, వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, ఎం.దాసు, చింతపల్లి పోతురాజు, పీసీ అప్పారావు, బి. కొండబాబు సిహెచ్. సత్యన్నారాయణ, కొంబమ్మ, కె. అప్పుడు, కుంజుమేన్, మూగి దాసు, యల్లాజి, ఎస్. నర్సింగ్, హర్ష కుమార్ తో పాటు వ్యాపరులు పాల్గొన్నారు.

# సి.ఐ.ఎస్.ఎఫ్ సౌత్‌జోన్ డి.ఐ.జి రాజు హెచ్‌పిసియల్ సందర్శన



సింథియా: కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సిఐఎస్ఎఫ్) సౌత్‌జోన్ (చెన్నై) డి.ఐ.జి జియస్ఆర్ రాజు పారిశ్రామిక ప్రాంతంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (విశాఖ రిఫైనరీ) సంస్థను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహించిన మొక్కలను నాటే కార్యక్రమం, ఇంకుడుగోతులపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సంస్థలోని సిఐఎస్ఎఫ్ జవానుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ భూగర్భజలాలను కాపాడడంలో ప్రతీ ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. జీవకోటికి ప్రాణాదారమైన నీటిని పరిరక్షించు కోవాలని అన్నారు. అందుకు నీరు వృదాకాకుండా ప్రతీ ఒక్కరూ ఇంకుడు గోతులు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా భూగర్భజలాలు నిండుగా ఉండేటట్లు చేయాలని అన్నారు. లేకపోతే భూగర్భజలాలు ఎండిపోయి నీటిఎద్దడి వస్తుందని, బావితరాలకు నీటి వనరులు లేక జీవకోటి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

ముందుగా సంస్థలోని పలు విభాగాలను సందర్శించి సంస్థ సంరంక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఐఎస్ఎఫ్ అధికారి టి.వి.రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డులు



గాజువాక: ములగాడ మండలం పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వ వార్డు దుర్గానగర్, టిడిపికాలనీ కొండవాలు ప్రాంతంలో ప్రభుత్వభూమిలో రెవెన్యూ సిబ్బంది శనివారం హెచ్చరిక బోర్డులను పాతారు. ములగాడ తహశీల్దార్ రమాదేవి ఆదేశాలమేరకు ఈ బోర్డులను పాతినట్లు ఆర్ఐ రాజేశ్వరి తెలిపారు. కొండవాలు ప్రాంతంలో కొంతమంది ప్రభుత్వభూమిని చదును చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు, ఆక్రమించు కున్న స్థలాన్ని లక్షలకు అమ్ముకుంటున్నట్లు ఫిర్యాదులు రావడంతో సమాచారం మేరకు స్థలాన్ని గుర్తించి హెచ్చరిక బోర్డులను పాతామని తెలిపారు. ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల ఎవరైన కబ్జాకు పాల్పడినట్లు తెలిస్తే తగిన సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా, తగిన చర్యలు తీసుకుంటున్నామని అవసరమైతే రక్షణ గోడకూడా నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ లక్ష్మిసర్వేయర్, వీఆర్ఏలు కుమార్, శంకరమ్మ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయం వెనుక

# తల్లిదండ్రుల కృషి ప్రధానం

## ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పి. కళ్యాణి



విశాఖపట్నం : విద్యార్థులు విజయాలు సాధిస్తున్నారంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల యాజమాన్యాల సమన్వయంతోనే సాధ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పి. కళ్యాణి అన్నారు. ఈ సందర్భంగా శనివారం కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటుచేసిన పేరెంట్స్ మీట్ లో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పాఠశాలల యాజమాన్యాలు పిల్లల పట్ల, తల్లిదండ్రులపట్ల చిన్నచూపు చూస్తున్న తరుణంలో కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నూతనంగా తల్లిదండ్రుల సంఘాన్ని ఏర్పాటుచేయడం హర్షనీయమన్నారు. ఈ సంఘాల ద్వారా బాలికలపట్ల వ్యవహరించే అభ్యంతరకర తీరును పారద్రోలడమే కాకుండా, పిల్లల్లో భద్రతా భావాన్ని పెంచిన వారమవుతా మన్నారు. బాలికలపై చెడుగా ప్రవర్తించినా, ప్రసార ప్రచార మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టినవారికి జైలుశిక్ష అనుభవించే అవకాశం ఏర్పడుతుందన్నారు. స్కూల్ యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఈ చట్టాన్ని సమర్ధ వంతంగా అమలు చేయడానికి కమిటీలు అవసరమన్నారు. కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బి సాయిలక్ష్మి మాట్లాడుతూ గడచిన 20 సంవత్సరాలుగా పరిసర ప్రాంతీయుల సహకారంతో చక్కని ఫలితాలు సాధిస్తూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులపై ఎటువంటి ప్రేమానురాగాలు చూపిస్తామో అదే విధంగా వారి తల్లిదండ్రులపట్ల చూపుతామని వెల్లడించారు. పాఠశాల పై వస్తున్న ఏ చిన్న వదంతి వ్యాపించినా నమ్మవద్దని, పిల్లలే మా ఆస్థిఅని బంగారు భవితే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూటీ టాటాఏసి ఢీ ఒకరు మృతి

## మరొక్కరి పరిస్థితి విషమం

పరవాడ: జివిఎమ్ సి యాభైఐదోవ వార్డు పరిది దేశపాత్రునిపాలెంలో స్కూటీ టాటాఎసి డీకొట్టడముతో ఒకరుమృతి, మరొక్కరి పరిస్థితి విషమంగాఉంది.దీనికి సంబందించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము గాజువాకనుండి యలమంచిలివైపు వెళ్తున్న టాటాఎసి నుండి దేశపాత్రునిపాలెంలో ఎదురుగావస్తున్న స్కూటీ డీ కొట్టింది. ఈప్రమాదంలో చినగంట్యాడ,కణితిరోడ్ చెందినజనగాశేఖర్ (28)తండ్రిశాంతారామ్ అక్కడిక్కడే మ ృతిచెందాడు. ద్వీచక్రవాహనంపై ప్రయాణిస్తున్న మరొక్కవ్యక్తి అమిత్ కర్ఫాన్ కు గాయాలుకావడముతో అయన్ని హస్పత్రికి తరిలించారు. ఈప్రమాదంపై పరవాడపోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



*వీఎంఆర్‌డిఎ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన ద్రోణంరాజు శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాన్నిచ్చి అభినందనలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా శంకర రావు. కంచెర దాలిమ్ దొర, గాలి పార్వతి, మీసాల విజయలక్ష్మి, ధనాల అమర్, శాంతికుమారి, రాజు తదితరులు పాల్గొన్నారు.*

# ఘనంగా 234 సిఆర్పిఎఫ్ లో 81వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : మహా విశాఖ 4 వ వార్డ్ బక్కన్నపాలెం పరిధి లో ఉన్నటువంటి 234 సిఆర్పిఎఫ్ బెటాలియన్లో 81వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు , కమాండెంట్ బాల పుర్ కర్ ఆధ్వర్యంలో బెటాలియన్ ఆవరణలో సుమారు 500 మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం కమాండెంట్ బాల పుర్ కర్ మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ కొరకు మూడు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశామన్నారు మరియు నేటి నుంచి ఆవరణలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్టు ప్రకటించారు అనంతరం జవాన్ ల మధ్య వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు అలాగే జవాన్లు వారి కుటుంబ సభ్యులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో సెకండ్ -ఇన్ - కమాండెంట్ నరేష్ కుమార్ యాదవ్, కాసం ఖాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలసురక్షత యువజన వైద్యపరీక్షలు



అనంతగిరిః మండలంలోని కొత్తవలస బాలుర పాఠశాలలో ప్రదానమంత్రి బాలసురక్షత యువజన వైద్యపరీక్షలు వైద్యులు నిర్వహించారు. బాలురకు 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రతీ విద్యార్థి కి వైద్యపరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్కరావు విద్యార్థులు పాల్గొన్నారు,

# కాకినాడలో నేడే ఆరుజిల్లాల రోటరీ సదస్సు

కాకినాడ: రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ సూర్యకళామందిరం నందు ఆరుజిల్లాల రోటరీ సదస్సు జరుగుతోందని క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ మెంబర్ షిప్ సెమినార్ కమిటీ చైర్మన్ ఎస్. చిరంజీవి రెడ్డి సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఎమ్. వీరభద్రారెడ్డి (బాబి) బాద్యతలు చేపట్టినతరువాత తొలిసెమినార్ నిర్వహణ అవకాశాన్ని గోల్డెన్ జూబ్లీ క్లబ్‌కు కల్పించారని విస్తృతం పేరిట డిస్ట్రిక్ మెంబర్‌షిప్ సెమినార్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలిసెమినార్‌ను స్పాన్సర్‌చేసే అవకాశాన్ని గవర్నర్‌బాబి కల్పించడంపట్ల ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ సెమినార్‌లో ముఖ్యఅతిధిగా సుభోద్ జోషి పాల్గొంటున్నారని డి.ఎమ్.సి. డి. రాఘవయ్య జ్యోతీప్రజ్వలన చేస్తారని సెమినార్ లీడర్‌గా ఎమ్. జగదీశ్వరరావు వ్యవహరిస్తారని ఈ సమావేశంలో పి.డి.జిలు కె.వి.ఎస్. ఆంజనేయమూర్తి, ఎల్ సత్యన్నారాయణ (టిక్కు), డా. ఎస్.వి.ఎస్.రావు, డా. డి.వి.ఆర్. పూష, డి.జి.ఎన్. ఎమ్. రామారావు, డి.జి.ఇ. ఎమ్. సతీష్ బాబు, జి. రాఘవయ్యపలువురు పాల్గొని వివిధ అంశాలపై ప్రశంగిస్తారని తెలిపారు.

ఈ సదస్సు ఆదివారం (28) ఉదయం 9.30 గం॥లకు ప్రారంభమై మద్యాహ్నం 2గం॥ పూర్తి అవుతుందని వివరించారు.

కృష్ణాజిల్లానుండి శ్రీకాకుళం జిల్లా వరకు వున్న రోటరీ క్లబ్‌ల సభ్యులందరూ ఈ సెమినార్‌లో పాల్గొనడానికి నగరానికి వస్తున్నారని ఆయన వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన విసృతం రోటరీ డిస్ట్రిక్ట్ సమావేశం కాకినాడలో జరుగుతోందని నగరంలో ఉన్న క్లబ్ ల సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కొరారు.

# ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో డిబేట్ పోటీలు



భీమునిపట్నం: ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం వారి ఓక్ డిబేట్ సోసైటీ నిర్వహించిన రెండవ ఇంటర్ స్కూల్ కాంపిటేషన్ స్పీక్ అవుట్ లో విశాఖపట్నంలో వివిధ పాటశాలలకు చెందిన 123 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ చర్చా పోటిలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు చాలా ప్రావణ్యంతో వారి వారి వాగ్విదాలలో ఎంతో ప్రతిభను చూపారు.

జూనియర్స్ విబాగంలో ప్రదమ ద్వితీయ స్థానాలు నేవీ చిల్డ్రేన్స్ స్కూల్ నౌసేన్ బాగ్ వారు సాధించారు.సినియర్స్ లో ప్రథమ బహుమతి ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కి, ద్వితీయ బహుమతి నేవీ చిల్డ్రేన్స్ స్కూల్ నౌసేన్ బాగ్ వారు సాదించారు.జార్జ్ విలియంస్ బెస్ట్ డిబెటర్ (సినియర్) అవార్డ్ 2019 ,నిత్యా మహెష్ బెస్ట్ డిబెటర్ (జూనియర్స్) అవార్డ్ 2019 ప్రత్యక అవార్డు లు అందుకున్నారు.

వీరికి మేజిస్ట్రేట్ లు డాక్టర్ వి సి సుధీర్, సుష్మారాజ్,డాక్టర్ వాణి సుబ్రమణ్యం బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ స్కూల్ ప్రిన్స్ పాల్ బిజూ బేబి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లోను ఒక సృజనాత్మక మైన మార్పు తెస్తుందని వారి ప్రతిభను మరింత పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు .

# తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం

భీమునిపట్నం: భీమిలి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో తేజ్ భరత్ మరియు తహసిల్దార్ వెంకట ఈశ్వరరావు ఆధ్వర్యంలో వి ఆర్.ఓ లు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు , సర్వేయర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో తేజ్ భరత్ భీమిలి మండలంలో గల గవర్నమెంట్ స్థలాలు గుర్తించాలని వాటి ద్వారా ప్రభుత్వం ఇళ్ళస్థలాలకు గాను పట్టాలు ఇవ్వడానికి వీలుంటుందని వీటిపై సమగ్ర దర్యాప్తు చేసి నివేదికలు తయారు చేయాలని సూచించారని, స్పందన ద్వారా ఒచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పారని ,తహసిల్దార్ వెంకట ఈశ్వరరావు తెలిపారు. అలాగే ఎమ్మార్వో ఈశ్వరరావు విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నోషనల్ ఖాతాలు గల రైతులు ల్యాండ్ మ్యుటేషన్ పెట్టుకొని తద్వారా పాసుపుస్తకాలు పొందాలని, అలా పొందిన వారికి మాత్రమే ప్రభుత్వం అక్టోబరు నెలలో ఇవ్వనున్న పెట్టుబడి సాయం అందుతుందని చెప్పారు.

అదేవిధంగా ఆక్రమణ దారులు ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని వాటిని వెంటనే తొలగించడమే కాకుండా వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విద్యతోనే ఉన్నతి : ఎమ్మెల్యే ద్వారంపూడి

## తెలుగు రాష్ట్రాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రభంజనం



కాకినాడ: విద్యతోనే ఉన్నత స్థితి సాధించవచ్చునని ఆస్తులు, అంతస్థులు లేకపోయినా విద్య మాత్రం చనిపోయేంత వరకు ఉంటుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. కాకినాడలోని ప్రముఖ పోలీసు శిక్షణ సంస్థ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ద్వారంపూడికి శనివారం ఘనసన్మానం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ సంకల్ప సిద్ధితోనే ఉన్నత స్థితికి చేరవచ్చునని అన్నారు. లక్ష్యంతో ప్రతి ఒక్కరూ చదివి వృద్ధిలోకి రావాలని ఆయన సూచించారు. సంస్థ గౌరవాధ్యక్షులు గుంటూరి శ్యామ్ మాట్లాడుతూ ప్రముఖ ఉద్యోగాలు చేస్తున్న తమ దంపతులు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలనే సత్‌కల్పతంతో తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి శిక్షణ సంస్థను లాభాపేక్ష లేకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభించి 19సంవత్సరాల కాలంలో దాదాపు 12వేల మంది పోలీసు శాఖలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, ఈ సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ నిర్వహించిన ఎస్సై ఎంపిక పరీక్షలలో తమ విద్యార్థి కె.అప్పలసూరి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. అలాగే ఎపి పోలీసు శాఖ నిర్వహించిన ఎంపిక పరీక్షలలో 101 మంది ఎస్సైలుగా ఎంపికయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. తమ సంస్థకు సహకారం అందిస్తున్న ఎంతో మంది ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫస్ట్ ర్యాంకర్ అప్పలసూరి ఆయన తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇవో ఎస్.అబ్రహం, ఎస్ఎస్ఏ పివో విజయభాస్కర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉ ఎ న ం చ ా ల క ం ల ం ఎం.సువర్ణశోభారాణి,ఇన్‌కంటాక్స్ జాయింట్ కమిషనర్ ఎం.సుధాకర్,సిఐలు గోవిందరాజులు, కార్పొరేటర్ ఉషారాణి, ఆర్.కృష్ణ, రోకళ్ళ సత్యనారాయణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, శిక్షణా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో

# అబ్దుల్ కలామ్ వర్ధంతి



భీమునిపట్నం: భారత మాజీ రాష్ట్రపతి, భారతమాత ముద్దుబిడ్డ అబ్దుల్ కలామ్ నాలుగవ వర్ధంతి సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల ప్రాగణం లో ఉన్న అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూల మాలలువేశి ఘణంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో భీమిలి వైకాపా పట్టణ యువజన అధ్యక్షులు బింగి హరికిరణ్ రెడ్డి,, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్. ప్రభాకర్ నాయుడు, కొయ్య రామకృష్ణ , సి. హెచ్ . రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు/ గ్రామ సచివాలయాల నియామకాలను

# ప్రస్తుత కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో భర్తీ చేయాలి

## మిగిలిన ఖాళీలను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలి

విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా వార్డు, గ్రామ సచివాలయాల్లో 1,28,589 పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో ఎఎన్ఎం పోస్టులు 13,540 నియామకం చేయనున్నట్లు నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే ఇప్పటికీ వైద్య ఆరోగ్యశాఖలో 09 ఎఎన్ఎం, యూరోడియన్, ఎఎన్ఎం, సెకెండ్ ఎఎన్ఎం, హైర్డ్ ఎఎన్ఎం, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు మరియు 104 తదితర విభాగాలతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్దతిన ఎఎన్ఎంలు గత 4 - 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరంతా కలిసి సుమారు 8 వేలమంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తమను రెగ్యులరైజ్ చేస్తారన్న ఆశతో వీరంతా సేవలందిస్తున్నారు. కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని 2004 నుండే కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు హామీనిచ్చాయి. గౌ॥ముఖ్యమంత్రి శ్రీవైఎస్.జగన్ గారు కూడా రెగ్యులరైజ్ చేస్తామన్నారు. పైపోస్టులో వీరందరినీ రెగ్యులరైజ్ చేయమని, మిగిలిన ఖాళీలనే నేరుగా భర్తీ చేయమని ఎ.పి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు,



ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ జెఎసి విజ్ఞప్తి చేస్తున్నది. పై ఉద్యోగులే కాక మున్సిపాలిటీ, గ్రామపంచాయితీ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, విద్య, సంక్షేమ, విద్యుత్, రెవిన్యూ, సెరికల్చర్, మహిళా, శిశు సంక్షేమశాఖలలోనూ ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వారిని కూడా ప్రభుత్వం ప్రకటించినపై పోస్టులలో రెగ్యులరైజ్ చేసి మిగిలిన ఖాళీలను భర్తీ చేయవలసిందిగా జెఎసి విజ్ఞప్తి చేస్తున్నది. ప్రస్తుతం పనిచేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేశాకే మిగిలిన ఖాళీలను భర్తీ చేయాలని జెఏసి కోరుతున్నది. తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలోనూ ప్రభుత్వ ప్రతినిధులకు, మంత్రులకు సామూహిక వినతిపత్రాలు ఆగస్టు 3లోగా సమర్పించాలని వివిధ శాఖల వారి కమిటీలకు జెఎసి పిలుపునిస్తున్నది.

# స్పందనకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి

## నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు



కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు స్పష్టం చేశారు.

శనివారం కోటవురట్ల తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యల తీవ్రతను బట్టి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులు సామరస్య పూర్వకంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుని సమస్యలను విని, తప్పనిసరిగా రసీదును అందజేయాల్సి ఉంటుందన్నారు. తహశీల్దార్ కార్యాలయంకు ఎక్కువగా భూ సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, అదే విధంగా రేషన్ కార్డుల కొరకు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.

వాటిని పరిశీలించి సత్వర పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. నిరుపేదలకు స్థలాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం పూనుకుందని, కావున వెంటనే స్థలాలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామారావు, డిటి సోమశేఖర్, ఆర్ఐ కృష్ణమూర్తి, ప్రసాద్, పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ మురళీధర్ రెడ్డి

## డెంగ్యూ అదుపునకు ప్రత్యేక చర్యలు

కాకినాడ: జిల్లాలో వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.కాకినాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిఅవగాహనపై శనివారం డైరీఫారమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు నమోదయ్యాయని వీటిని అరికట్టడానికి తక్షణ చర్యలు చేపట్టామన్నారు.జిల్లాలో మలేరియా ,డెంగ్యూ ఉందని ,డెంగ్యూ వ్యాధిని కూడా పూర్తి స్థాయిలో అదుపు చేయడానికి చర్యలు చేపడతున్నామన్నారు. ఈ మేరకు గతంలో వ్యాధులు నమోదైన ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి ఆ ప్రాంతాల్లో ముందు జాగ్రత్తలు చేపడుతున్నారని, అదే విధంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.మేయర్ సుంకర పావని మాట్లాడుతూ నగరంలో అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ,



అదేవిధంగివఆఅ వ్యక్తిగత పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మేయర్ సూచించారు.ఈ సందర్భంగా డైరీఫారమ్ సెంటర్ నుండి దుమ్ములపేట వరకు నిర్వహించిన ర్యాలీలో డిప్యూటీ మేయర్ కాళా సత్తిబాబు, మున్సిపల్ కమీషనర్ కె. రమేష్, నగరపాలక సంస్థ సెక్రటరీ ప్రమోద్ కుమార్ , ఎంమెచ్‌వో డా. ప్రశాంత్, ఆదిత్య మహిళా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రవిశాస్త్రికే మళ్లీ కోచ్ పగ్గాలు: అన్షుమన్

ముంబై: టీమిండియా ప్రధాన కోచ్ రవిశాస్త్రిని మార్చేందుకు బీసీసీఐ భయపడుతోందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో మాజీ క్రికెటర్ అన్షుమన్ గైక్వాడ్ చేసిన వ్యాఖ్యలు అందుకు ఊతమిస్తున్నాయి. రవిశాస్త్రి సహా మిగతా సిబ్బంది పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో కొత్త కోచ్, ఇతర సిబ్బంది కోసం బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ నెల 30తో దరఖాస్తుల గడువు ముగియనుంది. వచ్చే నెలలో ఇంటర్వ్యూలు నిర్వహించి కోచ్, మిగతా సిబ్బందిని ఎంపిక చేయనుంది. ఈ బాధ్యతలను కపిల్‌దేవ్ నేతృత్వంలోని సలహా కమిటీకి క్రికెట్ పాలకుల కమిటీ (సీవోఏ) అప్పగించింది. ఇందులో అన్షుమన్ గైక్వాడ్, శాంత రంగస్వామి సభ్యులుగా ఉన్నారు. తాజాగా, అన్షుమన్ ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. టీమిండియా ప్రధాన కోచ్‌గా మళ్లీ రవిశాస్త్రిని నియమించే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టు పేర్కొన్నాడు. జట్టు కోసం రవి ఎంతగానో కష్టపడ్డాడని ప్రశంసించాడు. టీమిండియా వరుస విజయాలే ఆ విషయాన్ని చెబుతున్నాయన్నాడు. తన వరకు వస్తే రవిశాస్త్రే మళ్లీ కోచ్‌గా నియామకం అయ్యేలా కనిపిస్తోందని అన్షుమన్ చెప్పుకొచ్చాడు.

కాగా, రెండు రోజుల క్రితం బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. రవిశాస్త్రిని తప్పిస్తే జట్టు సమీకరణాలు మారిపోయి జట్టుకు కీడు జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. తాజాగా, అన్షుమన్ కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేయడంతో రవి నియామకం దాదాపు ఖాయమైనట్టేనని తెలుస్తోంది.

# రీ వేల్యుయేషన్‌కు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు

పదిరోజుల్లో విద్యార్థులకు ఫలితాలను అందిస్తాం .. రీ వేల్యుయేషన్ ప్రగతిని తెలిపే యాప్ రూపకల్పనకు శ్రీకారం

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూలో రీ వేల్యుయేషన్‌కు దరఖాస్తు చేసిన విద్యార్థుల ఫలితాలను అందించడానికి స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గత 9 నెలలుగా 12 వేలకు పైగా విద్యార్థుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించామన్నారు. రానున్న 10 రోజుల్లో ప్రత్యేకడ్రైవ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు రీవేల్యుయేషన్ పూర్తిచేసి ఫలితాలను అందిస్తామన్నారు. ఇప్పటి వరకు రీ వేల్యుయేషన్‌కు దరఖాస్తు చేసిన ప్రతీ విద్యార్థి ఫలితాలను అందించడానికి కృషిచేస్తున్నామన్నారు. అకడమిక్ డీన్ పర్యవేక్షణలో మూల్యాంకనం ప్రక్రియ చేయించడం జరుగుతుందని. విద్యార్థులు దరఖాస్తు చేసిన సబ్జెక్టుకు చెందిన జవాబుపత్రాన్ని మూల్యాకనం సంబంధిత శాస్త్ర ఆచార్యునితో వెంటనే చేయించి ఫలితాలు విడుదల చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. వర్సిటీ పరిపాలనా భవనంలోనే మూల్యాకన ప్రక్రియ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

వర్సిటీలో రీ వేల్యుయేషన్‌కు దరఖాస్తు చేసిన ప్రతీ విద్యార్థికి ఉపయుక్తంగా ఒక యాప్‌ను రూపకల్పన చేస్తున్నామన్నారు. విద్యార్థి రీ వేల్యుయేషన్‌కు దరఖాస్తు చేసిన వెంటనే సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అక్కడ నుంచి సంబంధిత జవాబు పత్రాన్ని గుర్తించడం, మూల్యాంకనానికి పంపడం, మూల్యాకనం ముగించి ఫలితాలు విడుదల చేయడం వరకు యాప్‌లో ఎప్పటికప్పుడు దర్శనమిస్తాయన్నారు. విద్యార్థి దరఖాస్తు చేసిన నాటి నుంచి కేవలం 15 రోజుల వ్యవధిలోనే మూల్యాకనం ముగించి ఫలితాలు అందించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులకు సమర్థ, సత్వర సేవలు అందించే దిశగా నిరంతరం పనిచేస్తామన్నారు.

పరీక్షల విభాగంలో విద్యార్థులకు ఎటువంటి జాప్యం లేకుండా సత్వర సేవలు అందించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. దీనికోసం అందుబాటులో ఉన్న సాంకేతికత, వనరులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ విద్యార్థులకు ఉపయుక్తంగా సేవలను అందించడం జరుగుతుందన్నారు.

# ప్రకృతి విపత్తుల నివారణకే షణ్ముఖారాధన

- ఘనంగా అడ్డైకృత్తికోత్సవం
- శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు, పూజలు
- శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి



రుషికేష్: షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు ఋషికేశ్‌లో నిర్వహిస్తున్న భాగంగా శ్రీ శారదాపీఠం శాఖా భవనంలో శనివారం అదైకృత్తిక పర్వదినం సందర్భముగా శ్రీ దండాయుధపాణికి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి ) సమక, చమక, మన్యుసూక్తం, పురుషసూక్తం, వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీస్వామివారు అనుగ్రహభాషణం చేస్తూ విపత్తులు వంటివి కలుగకుండా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి మరియు వేదవిద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో శ్రీ స్వామివారు దివ్య ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాంగణంలో గల శ్రీ వల్లీ దేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి పంచామృతాభిషేకం ఘనంగా జరిగింది. ముందుగా పీఠప్రాంగణంలో గల శ్రీ దక్షిణామూర్తి దేవాలయము నుండి హరోం హర నినాదముతో భక్తులు భక్తి పారవశ్యముతో పాలకావడి ఊరేగింపు నిర్వహిచారు. అనంతరం సాయంత్రం శ్రీ వల్లీ దేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి కళ్యాణోత్సవం కనులకు విందుగా పండితులు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# శాఖాహారంతో శాశ్వత ఆరోగ్యం

## ఇస్కాన్ మాతాజీ నితాయి సేవిని



విశాఖ సిటీ: శాఖాహార ప్రాముఖ్యతను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేస్తూ సర్క్యూట్ హౌస్ దరి, డివైన్ టచ్ స్కూల్లో విద్యార్థులచే పండ్లు, కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్కాన్ మాతాజీ నితాయి సేవిని హాజరై పండ్లు, కూరగాయల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మాతాజీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రకృతిపరంగా భూమి నుంచి లభించినటువంటి సేంద్రీయ ఎరువుల ద్వారా పండించిన పండ్లు, కూరగాయలతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. దైవానుగ్రహంతో పొందిన శాఖాహారమే శాశ్వతంగా నిలుస్తుందన్నారు. కూరగాయలను ఆకుకూరలను, పండ్లను పండించడంలో రైతులు పడ్డ శ్రమను రైతులు తీసుకొనే జాగ్రత్తలను వివరించి రైతుల నిస్వార్థ సేవలను కొనియాడారు. విద్యార్థులకు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లపై అవగాహన కల్పిస్తూ శాఖాహార ప్రదర్శనను ఏర్పాటు చేసిన డివైన్ టచ్ పాఠశాల సిబ్బందిని ప్రసంశించి, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు పండ్లు, కాయగూరల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రకలాపాలకు చెక్!

కశ్మీర్ : జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదకార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే 10 వేల మంది అదనపు పారామిలటరీ బలగాలను జమ్మూకశ్మీర్‌కు పంపాలని కేంద్రం నిర్ణయించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే జమ్మూ కశ్మీర్‌కు 10 వేల మంది అదనపు పారామిలటరీ బలగాలను పంపనున్నట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైనికులను విమానాల్లో జమ్మూ కశ్మీర్‌కు తరలించనున్నట్లు సమాచారం. కశ్మీర్ లోయలో ప్రస్తుతం కొనసాగుతున్న ఉగ్రవాద వ్యతిరేక చర్యలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవల జమ్మూ కశ్మీర్‌లో పర్యటించి అక్కడి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. ఆయన కశ్మీర్ నుంచి తిరిగి వచ్చిన రెండు రోజులకే కేంద్రం తాజా నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అమర్‌నాథ్ యాత్రను విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల 40 వేల అదనపు బలగాలను జమ్మూ కశ్మీర్‌కు పంపింది. అంతకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరి 14న దాదాపు 100 కంపెనీల బలగాలు రాష్ట్రానికి తరలివెళ్లాయి.

లోక్‌సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకే అదనపు బలగాలను పంపుతున్నట్లు అప్పట్లో కేంద్రం ప్రకటించింది.

# అవినీతిరహిత, పారదర్శక పాలనకు శ్రీకారం

- అక్రమ కట్టడాలు, భూ ఆక్రమణలు లేకుండా చూడండి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన వ్యవహారాల శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం అవినీతిరహిత, పారదర్శకపాలనకు శ్రీకారం చుట్టినట్లు పర్యాటక, సాంస్కృతిక, యుజన వ్యవహారాల శాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జివియంసి కార్యక్రమాలను శనివారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల పలు వార్తా పత్రికలలో వచ్చిన వార్తలుకు సంబంధించిన అక్రమ కట్టడాలు, భూ ఆక్రమణలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నివాసభవనంను కమర్షియల్ కు వాడు తుంటే వాటిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పారిశుధ్యం మెయిన్ రోడ్‌లు, ప్రధాన రహదారులపైనే కాకుండా పేదల నివాసాలు (స్లమ్స్) లో సక్రమంగా నిర్వహించి పరిసరాలు మెరుగుపరచాలని కోరారు. స్థానిక పరిశ్రమలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే కేటాయించాలని, బి.సి, యస్.సి, యస్.టి మహిళలకు 50 శాతం రిజర్వేషన్, రూ.100 కోట్లకు మించిన పనులను పరిశీలించి అనుమతించడానికి జూడిషియల్ కమిషనర్ వేసిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌గా అభివర్ణించారు.

వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. నగరానికి మంచి నీటి సమస్యలేకుండా చూడాలని పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యులు యం.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ స్మార్ట్‌సిటీగా రూపొందుతున్న నగరానికి 24x 7 త్రాగు నీటి సరఫరా ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేక అధికారి వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ త్రాగునీటి సమస్య, కంటామనేషన్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జివియంసి కమిషనర్ డా.జి.సృజన నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తీసుకోంటున్న చర్యలు గురించి వివరించారు. త్రాగునీరు, జివియంసి పనులు, పారిశుధ్యం, గృహనిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో జివియంసి అధికారులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ నాయకులు వంశీక్రిష్ణ శ్రీనివాస్, అక్కరమాని విజయనిర్మల, కొయ్య ప్రసాదరెడ్డి, మాజీ శాసనసభ్యులు మళ్ళ విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు ఐ-స్పార్క్

- బాధితులకు తక్షణ రక్షణ
- అన్ని సెంటర్లలో సిసి టీవీలు
- నిరంతర నిఘాతో నేరనియంత్రణ సాధ్యం
- విశాఖ రూరల్ ఎస్పీ అట్టాడ బాపూజీ



నర్సీపట్నం: పట్టణంలో ఎక్కడైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో బ్లూ ఫోర్సు రక్షక సిబ్బంది హాజరై సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని విశాఖ రూరల్ ఎస్పీ అట్టాడ బాపూజీ తెలిపారు. శనివారం ఉదయం నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఐ-స్పార్క్(ఇంటిగ్రేటెడ్ సర్వే లెన్స్ పెట్రోలింగ్ అండ్ రెస్పాన్స్ సెంటర్)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాపూజీ మాట్లాడుతూ నర్సీపట్నం టౌన్‌లో నిరంతర నిఘా, గస్తీ ఉండాలన్న ఉద్దేశంతో నేరాలను నియంత్రించాలన్న ఆలోచనతో ఈ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. నిరంతరం గస్తీ రెస్పాన్స్ కూడా ఉంటుందన్నారు. అన్ని సెంటర్లలో సిసి టీవీలను పెట్టి నిఘాను మరింత కట్టుదిట్టం చేశామన్నారు. 24 గంటలు గస్తీ ఉండే విధంగా ఎవరైనా ఆపదలో ఉండి డయల్ 100కి కాల్ చేస్తే నిమిషాల్లో వెళ్లి ఆదుకోవడం జరుగుతుందన్నారు. దీన్ని నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్ చొరవతో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సెంటర్ ద్వారా 30 మంది స్టాఫ్ ఫీల్డ్‌లో ఎల్లవేళలా అర్ధరాత్రి, మిట్ట మధ్యాహ్నం అన్న తేడా లేకుండా అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నిరంతర నిఘా ద్వార నేర నియంత్రణ జరుగుతుందన్నారు. నేరాలను నియంత్రించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. నేరం జరగక ముందే మనం నియంత్రించగలిగితే , సమాజానికి ఉపయోగపడుతుందన్న ఆలోచనతో పాటు, నేర నియంత్రణ, ప్రివెంటివ్ పోలీసింగ్ మీద బాగా ఫోకస్ చేస్తూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఎక్కడైనా ఎటువంటి అసాంఘిక శక్తుల పై సమాచారం ఉన్న వెంటనే కాల్ చేస్తే స్పందించి నిఘా పెట్టి నియంత్రణకు కృషి చేస్తామన్నారు. కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్, టౌన్ సిఐ లక్ష్మణరావు, రూరల్ సిఐ అప్పలనాయుడు, టౌన్ ఎస్సైలు లక్ష్మణరావు, రమేష్, టి.శ్రీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లాటిన్ అమెరికాతో భారతవాణిజ్య బంధం ప్రయోజనకరం

గీతంలో భారత మాజీరాయబారి ఆర్.విశ్వనాధన్



సాగర్‌నగర్ : లాటిన్ అమెరికాతో భారత వాణిజ్య బంధాలు రానున్న కాలంలో అత్యంత ప్రయోజనకరంగా మారనున్నాయని ముఖ్యంగా చమురు ఉత్పత్తులు, వ్యవసాయం ఉత్పత్తుల దిగుమతులలో భారతదేశం లబ్ధి పొందవచ్చునని భారత మాజీ రాయబారి రంగరాజ విశ్వనాధన్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ విదేశీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన లాటిన్ అమెరికాతో భారత వాణిజ్యం అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. వెనిజులా, ఉరుగ్వే, పెరుగ్వే దేశాలలో భారత రాయబారిగా పనిచేసిన రంగరాజ విశ్వనాధన్ లాటిన్ అమెరికాలోని 19 దేశాలతో భారతీయ వాణిజ్య సంస్థలు ఇప్పటి వరకు 10 బిలియన్ డాలర్లమేర పెట్లుబడుల పెట్టాయని తెలిపారు. భారతదేశం నుంచి ఎగుమతులు సమీపంలో ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ తదితర దేశాలకంటే దూరంలో ఉన్న లాటిన్ అమెరికాలోని మెక్సికో, బ్రెజిల్, కొలంబియా వంటి దేశాలకు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశంతో ఉన్న వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకోవడానికి పలు లాటిన్ అమెరికా దేశాలు భారత్‌లోని ప్రముఖ పట్టణాలలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు. భారతీయ పరిశ్రమలు, ఎగుమతిదారులు ఈ అవకాశాన్ని మరితగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతంరావు అద్యక్షత వహించారు.గీత ఉపాద్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఎమ్ఎల్‌సి మాధవ్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాధా రఘురామ పాత్రుని తదితరులు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com